కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ బుధవారం 26 మార్చి 2025

సంపుటి: 14, సంచిక: 353 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

రేపు ఉప్పల్ స్టేడియంలో మ్యూజికల్ ఈవెంట్

ఉప్పల్ జనవరి 25 (నిఘా న్యూస్)
ఉప్పల్‌లో ఈ నెల 27 న లక్నోతో సన్‌రైజర్స్ తలపడనుంది. ఈ మ్యాచ్ కు ప్రత్యక్షంగా హాజరయ్యే ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్. ప్రారంభానికి ముందు మ్యూజిక్ డైరెక్టర్ తమన్ తన సంగీత కార్యక్రమంతో ప్రేక్షకుల్ని అలరించనున్నారు. ఐపీఎల్ అధికారిక హ్యాండిల్ ఈ విషయాన్ని వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఐపీఎల్ జరుగుతున్న పలు స్టేడియాల్లో మ్యాచ్ కు ఇదే తరహాలో మ్యూజికల్ ఈవెంట్స్ ను బీసీసీఐ నిర్వహిస్తోంది.

ఏప్రిల్ తొలి వారంలో...
మెగా డీఎస్సీ నోటిఫికేషన్
సెలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు
2

ఎస్ఎల్‌బీసీ ఘటనలో
మరో మృతదేహం
2

ఆలయ ప్రసాదాలపై
జీఎస్టీ ఎత్తివేత

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఐటి బిల్లు సెలెక్ట్ కమిటీ పరిశీలనలో నివేదిక ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి
2

డిజిటల్ హెల్త్ కార్డుల ఊసేది?
ఏడాదయినా కార్యరూపం దాల్చని పథకం

హైదరాబాద్ మార్చి 25(నిఘా న్యూస్)
తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆధార్ కార్డు తరహాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఏడాది కింద ప్రకటించారు. అయినా నేటికీ అది కార్యరూపం దాల్చలేదు. ప్రజల హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తామని కెసిఆర్, రేవంత ప్రకటించినా ఇద్దరూ మాటతప్పారు. గతేడాది జుల్కె నుంచి హెల్త్ ప్రొఫైల్ కార్డులను ఇస్తామని రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం, ప్రజలు గర్వించేలా
..మిగతా 2లో

తప్పుడు లెక్కల మంత్రి శ్రీధర్ బాబు
మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్‌రావు సవాల్

హైదరాబాద్ మార్చి 25(నిఘా న్యూస్)
కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర అన్నీ తప్పుడు లెక్కలే ఉన్నాయని, ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలపై అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. తాము ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ జరగలేదని మంత్రి శ్రీధర్ బాబు సత్యదూరం మాటలు మాట్లాడారు. నేను ఛాలెంజ్ వేస్తున్నా బీఆర్ఎస్ హయాంలో 26 వేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి.. 8 వేల ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా, మరో 18 వేల ఉద్యోగాలు గురుకులాల్లో నియామకాలు చేసినం. 26 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తే ఒక్కటి కూడా భర్తీ చేయలేదని శ్రీధర్ బాబు మాట్లాడడం సరికాదు. ఇక రెండో విషయానికి వస్తే, ఎన్ని స్కూళ్లు మూతపడ్డాయని మా సబితక్క అడిగితే 79 స్కూల్స్ తెరిపించామని బాగానే చెప్పారు. కానీ కాంగ్రెస్ పాలనలో మూతబడ్డ 1913 స్కూళ్ల సంగతి ఎందుకు మాట్లాడరని అడుగుతున్నానని మంత్రి శ్రీధర్‌బాబును హరీశ్‌రావు ప్రశ్నించారు.

35 సవరణలతో...
లోక్‌సభలో ఆర్థిక బిల్లుకు ఆమోదం
ఇక రాజ్యసభలో ఫైనాన్స్ బిల్లుపై జరగనున్న చర్చ
2

మరో నాలుగేళ్లలో...
ప్రతి ఒక్కరికి సొంతిల్లు
ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల సోలార్ రూఫ్ టాప్ యూనిట్లు

మరో లక్ష ఎకరాల్లో అరకు కాఫీ ఉత్పత్తి
వేసవి నీటి ఎద్దడిపై కార్యాచరణ
కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు

అమరావతి మార్చి 25(నిఘా న్యూస్)
వేసవి నీటి ఎద్దడిపై సీఎం చంద్రబాబు ఆయా జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవి పూర్తయ్యే వరకు జిల్లాల్లో కాల్‌సెంటర్లు పెట్టుకోవాలని తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నీళ్ల సమస్యలపై జీపీఎస్ రియల్ టైమ్ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వేసవిలో ఎక్కడా కూడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు కలెక్టర సదస్సులో ఆదేశించారు. వేసవి కాలంలో గ్రావిరీణ ప్రాంతాలు, పట్టణాలు ఎక్కడ్కెనా సరే తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. దీనికోసం వేసవి కాలం పూర్తయ్యేవరకు జిల్లాల్లో తాత్కాలిక కాల్ సెంటర్లు ఏర్పాటు చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మంచినీళ్ల సమస్య ఎక్కడ్కెనా తలెత్తినా దాన్ని రియల్ టైమ్‌లో పర్యవేక్షించి పరిష్కరించాలని సీఎం చంద్రబాబు అన్నారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను అన్నింటిని నీటితో నింపాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రజలకు తాగునీరు అందించే ఏర్పాట్లకు సంబంధించి ఎక్కడా కూడా నిధులకు కొరత లేదని, జిల్లా కలెక్టర్లు దీనిపైన ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. వేసవి
..మిగతా 2లో



ఛత్తీస్‌గఢ్‌లో ఐదుగురు
మావోల మృతి
ముగ్గురి మృతదేహాల స్వాధీనం
మృతుల్లో 25 లక్షల రివార్డు కలిగిన మావోయిస్టు
కొనసాగుతున్న గాలింపు చర్యలు

చింతూరు మార్చి 25 (నిఘా న్యూస్) చతిస్గడ్ రాష్ట్రంలోని దంతివాడ జిల్లా గీదం పోలీస్ స్టేషన్ ప్రాంతంలో మావోయిస్టులకు పోలీసులు, భద్రతా దళాలు ముగ్గురు పురుష మావోయిస్టులను కథ మార్చాలి హతమార్చాయి. ముగ్గురి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. సంఘటన స్థలం నుండి ఇన్సస్ రైఫిల్, 303 రైఫిల్, ఇతర ఆయుధాల ను, మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్కౌంటర్లో 25 లక్షల రివార్డ్ కలిగిన తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు సుధీర్ అలియాస్ సుధాకర్‌గా గుర్తించారు. మరో ఇద్దరు సభ్యులు మన్ను వరస, పాండ్రు వుతారాగా గుర్తించారు. ఏడాది జనవరి నుండి ఇప్పటివరకు వందమంది మావోయిస్టులు ఎన్కౌంటర్లో మృతి చెందారు. దంతివాడ, బీజాపూర్, గీదం పోలీస్ స్టేషన్ పరిధిలోని గిరసాపార, నెల్గొడా, బొడగా, గెలు ఇకేలి రామాల సరిహద్దుల్లో మావోయిస్టు క్యాడర్ లోని ఉనికి గురించి సమాచారం
..మిగతా 2లో

ఉగాది ముహూర్తంగా....
కొత్త మంత్రులు

తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్
మంత్రి పదవిపై పలువురి ఆశావహుల ఆశలు
మంత్రి పదవి ఎవరిని వరిస్తుందోనని చర్చలు

హైదరాబాద్,మార్చి 25(నిఘా న్యూస్): ఎప్పుడెప్పుడా అని ఆశావహులు ఎదురు చూస్తోన్న తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం దగ్గరపడిరది. ఉగాది కానుకగా తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్
..మిగతా 2లో

వార్షికోత్సవం పూర్తి చేసుకున్న...
ఫిరాయింపు ఎమ్మెల్యేలు
ఫిరాయింపులపై నిర్ణయానికి స్పీకర్‌కు గడువు నిర్ణయించలేదన్న సుప్రీం విచారణ ఏప్రిల్ 2కు వాయిదా


2

జమిలి ఎన్నికల జేపీసీ
గడువు పొడిగింపు
లోక్‌సభలో మూజువాణి ఓటుతో ఆమోదం

న్యూఢిల్లీ మార్చి 25(నిఘా న్యూస్) ఒకే దేశం-ఒకే ఎన్నిక'పై ఏర్పాట్కెన జాయింట్ పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని 2025 వర్షాకాల సమావేశాల చివరి వారం మొదటి రోజు వరకు పొడిగించే ప్రతిపాదనను లోక్‌సభ మంగళవారం ఆమోదించింది. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' బిల్లు 2024 , కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు- 2024 పై లోక్‌సభలో నివేదిక సమర్పించడానికి సమయాన్ని పొడిగించాలని జాయింట్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ పిపి చౌదరి మంగళవారం ప్రతిపాదించారు. దీనిని సభ మూజువాణి ఓటు- ద్వారా ఆమోదించింది. దేశవ్యాప్తంగా ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం లోక్‌సభలో
..మిగతా 2లో

స్పీకర్‌ను నిలదీసిన సునీత
తన ప్రసంగం వినబుద్ధి అవ్వడం లేదన్న వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి
అసెంబ్లీలో బట్టలు విప్పుడు.. కత్తులు దూసుడేనా: మల్లారెడ్డి
2

వార్షికోత్సవం పూర్తి చేసుకున్న ఫిరాయింపు ఎమ్మెల్యేలు

ఫిరాయింపులపై నిర్ణయానికి స్పీకర్ కు గడువు నిర్ణయించలేదన్న సుప్రీమ్

విచారణ ఎప్రిల్ 2కు వాయిదా

న్యూఢిల్లీ మార్చి25 (నిఘా న్యూస్) తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఫిరాయింపుల వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు చర్య తీసుకునేందుకు తగిన సమయం అని చెప్పలేదని, అలాంటప్పుడు వాటిని కాదని తామెలా వెళ్లగలమని సుప్రీం ప్రశ్నించింది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి ఎలా రాయగలం అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం. పిటిషనర్ల తరపు న్యాయవాదులను ప్రశ్నించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సంబంధించి అనర్హత పిటిషన్లపై సుప్రీం కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరపున సీనియర్ న్యాయవాది అరియామా వాదనలు వినిపిస్తున్నారు. ముగ్గురు ఎమ్మెల్యేపై వేరు వేరుగా ఫిర్యాదు చేసినా స్పీకర్ స్పందించలేదని నోటీసు కూడా ఇవ్వలేదన్నారు. ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ తరపున లోకసభ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారని దానం నాగేందర్ గురించి ధర్మాసం దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. ఆ తర్వాత కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారని తెలిపారు. ఫిర్యాదులపై ఏం చేస్తారో, నాలుగు వారాల్లో షెడ్యూల్ చేయమని మాత్రమే హైకోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చిందని అయినప్పటికీ స్పీకర్ పార్టీ మారిన వారికి నోటీసులు ఇవ్వలేదన్నారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి, విచారణ సందర్భంగా ధర్మాసనం కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాతే నోటీసు ఇచ్చారన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13న మూడు వారాల్లో సమాధానం ఇవ్వాలని స్పీకర్ నోటీసు ఇచ్చారన్నారు. ఇప్పటికి మూడు వారాలు అయ్యిందని,ఆ మూడు వారాలు, నోటీసులు ఎటువెళ్లాయో తెలీదని కౌశిక్ రెడ్డి న్యాయవాది తెలిపారు. తాము ఫిర్యాదు చేసి దాదాపు ఏడాది పూర్తి అయిందని, ఇప్పటికీ స్పీకర్ షెడ్యూల్ కూడా చేయలేదని న్యాయవాది సుందరం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం అయ్యిందా అని న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నవ్వుతూ చెప్పారు. స్పీకర్ క్వాషి జ్యూడిషియరీ అధికారాలతో ఉన్నారని, రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని రాజ్యాంగం కల్పించిన హక్కులు, అధికారాలను కూడా పరిరక్షించాల్సిన బాధ్యత స్పీకర్‌పై కూడా ఉందని న్యాయవాది సుందరం తెలిపారు. ఒకవేళ అది జరగడం లేదు అని భావిస్తే హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి కూడా రాజ్యాంగం అవకాశం కల్పించిందన్నారు. అలాంటి సందర్భంలో రాజ్యాంగ పరిరక్షకులుగా కోర్టులు జోక్యం చేసుకోవచ్చని చెప్పుకొచ్చారు. స్పీకర్ క్వాషీ జ్యూడిషియరీ అధికారాలతో ఒక ట్రిబ్యునల్‌గా స్పీకర్ వ్యవహరించాలన్నారు. స్పీకర్ అధికారాల్లోకి వెళ్లాలని, ఆయన వీధుల్లో జోక్యం చేసుకోవాలని కోరడం లేదని కానీ, రాజ్యాంగ విధులు నిర్వర్తించాలని మాత్రమే తాము కోరుతున్నామన్న న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఇలాంటి వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు కూడా స్పీకర్‌ను తగిన సమయం అని స్పష్టంగా చెప్పలేదన్నారు. అలాంటప్పుడు తాము వాటిని కాదని ఎలా ముందుకు వెళ్లగలమని, ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి రాయలేం కదా అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం అభిప్రాయపడిరది. న్యాయవాది సుందరం మాట్లాడుతూ తగిన సమయం అనే విషయంలో ఒక్కో కేసులో ఒక్కో విధంగా నిర్ణయాలు జరిగాయన్నారు. కానీ, మూడు నెలల్లో నిర్ణయం తీసుకుని అమలు చేయాలని ఒక తీర్పులో సుప్రీంకోర్టు చెప్పిందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. గతంలో రాజేంద్ర సింగ్ రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుందని, కేవలం నాలుగు వారాల్లోనే నిర్ణయం కూడా జరిగిపోయిందని తెలిపారు. రాజేంద్ర సింగ్ రాణా కేసులో మూడు నెలలు కాదని, నాలుగు వారాలే అని స్పష్టం చేయడంతో అనర్హత వేటుపడిరదని ఆర్యామ సుందరం వెల్లడిరచారు. మరో కేసులో తగిన సమయం అంటే నిర్ణయం స్పీకర్ మాత్రమే తీసుకోవాల్సి ఉంటుందని చెప్పిందని చెబుతూ పాడి కౌశిక్ రెడ్డి తరపున న్యాయవాది అరియామా సుందరం వాదనలను ముగించారు. అనంతరం తదుపరి విచారణను సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది.బీఆర్ఎస్ తరపు న్యాయవాదులు సుమారు రెండు గంటల పాటు సుదీర్ఘంగా వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ తరపు వాదనలు ముగియగా, తదుపరి విచారణను ధర్మాసనం ఏప్రిల్ 2కు వాయిదా వేసింది.

ఉగాది ముహూర్తంగా.... కొత్త మంత్రులు

మొదటి పేజీ తరువాయి...

ఇచ్చింది. నాలుగు మంత్రి పదవులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ పదవుల భర్తీకి ఆమోద ముద్ర పడిరది. అయితే కేబినెట్‌లో రెండు బెర్త్‌లను పెండిరగ్‌లో పెట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్, కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం, కాంగ్రెస్ కీలక నేతలతో ఢిల్లీలో సుదీర్ఘ సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. అధిష్ఠానంతో భేటీ అయ్యారు. తెలంగాణలో ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు. పార్టీ బలోపేతంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. అన్ని విషయాలతో పాటు కేబినెట్ విస్తరణపై కూడా చర్చ జరిగిందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. మార్పు నినాదంతో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి ఏడాదిన్నరయింది. అదిగో ఇదిగో అంటూ కేబినెట్ విస్తరణ ఆశవహులను ఊరిస్తూనే ఉంది. ప్రస్తుతం సీఎం సహా 12 మంత్రులు వున్నారు. లెక్క ప్రకారం కేబినెట్‌లో మరో ఆరుగురికి చోటు వుంటుంది. రెండు పెండిరగ్‌లో పెట్టాలనే నిర్ణయం జరిగినట్టు చర్చజరుగుతోంది.ఆ లెక్కన మంత్రి పదవి దక్కనున్న ఆ నలుగురు ఎవరన్నది ఆసక్తికరంగా మారిందిప్పుడు.

ఏప్రిల్ తొలి వారంలో... మెగా డీఎస్సీ నోటిఫికేషన్

సెలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు

అమరావతి, మార్చి 25(నిఘా న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. మెగా డీఎస్సీపై ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేశారు. మంగళవారం కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడుతూ డీఎస్సీపై స్పష్టత ఇచ్చారు. ఏప్రిల్ మొదటి వారంలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ప్రకటిస్తామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణతోనే డీఎస్సీ పోస్టుల భర్తీ ఉంటుందన్నారు. పాఠశాలల ప్రారంభం నాటికి పోస్టింగ్‌లు ఇవ్వాలని నిర్ణయించినట్లు- ముఖ్యమంత్రి వెల్లడిరచారు. అలాగే మే నెల నుంచి తల్లికి వందనం పథకం అమలు చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సచివాలయంలో రెండు రోజుల పాటు జరగనున్న కలెక్టర్ల సదస్సులో మాట్లాడుతూ.. కలెక్టర్లు జిల్లా ముఖ్య నిర్వహణా అధికారులు అంటూ..ఏసీ రూమ్‌లకు కలెక్టర్లు పరిమితం కావద్దన్నారు.. సమస్యల పరిష్కారంలో కలెక్టర్లది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యమని వెల్లడిరచారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని అందరం కలిసి గాడిలో పెట్టాలన్నారు. రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేస్తామని హామీరీ ఇచ్చామని.. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన తమ విధానమని తెలిపారు. కలెక్టర్లు దర్పం ప్రదర్శించడం కాదని.. క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. సంక్షేమ పథకాలు లేకపోతే పేదరిక నిర్మూలన జరగదన్నారు. సంక్షేమం అమలు చేయాలంటే అభివృద్ధి జరగాలని అన్నారు. అప్పులు తెస్తే ఎంతకాలం కొనసాగిస్తామని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ పాలనను ప్రజలు ఆమోదించలేదని.. అందుకే ప్రజలు కూటమికి తిరుగులేని తీర్పు ఇచ్చారన్నారు. ఐదేళ్లకు ఒకసారి ప్రజలు తీర్పు ఇస్తారన్నారు. 9 నెలల్లో అనేక హామీరీలు అమలు చేస్తూ వస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా రూ.4 వేలు పింఛన్ లేదు.. మనం ఇస్తున్నామన్నారు. దివ్యాంగులకు పింఛన్ రూ.6 వేలకు పెంచామని చెప్పుకొచ్చారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అని అన్నారు. ప్రపంచంలోనే బెస్ట్ మోడల్‌తో అమరావతి అభివృద్ధి జరుగుతుందన్నారు. అన్న క్యాంటీన్లతో రూ.5కే భోజనం అందిస్తున్నామని.. దీపం-2 కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. చెత్త పన్నును తొలగించామని తెలిపారు. 2027కు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడిరచారు. విజన్ 2047పై ప్రధానంగా కలెక్టర్లు దృష్టి పెట్టాలన్నారు.. పెన్షన్లను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది అన్నారు.. సోలార్ పవర్‌లో భాగంగా 20 లక్షల మందికి సోలార్ పవర్ ఇవ్వడంలో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. భవిష్యత్ ను ప్లాన్ చేసే పనిలో కలెక్టర్లు ఉండాలని స్పష్టం చేశారు.. ప్రజల్లో అత్యంత ప్రభావం కలిగించే వ్యక్తి కలెక్టర్.. కెరీర్‌లో కలెక్టర్... చీఫ్ సెక్రెటరీకి ఇవే ముఖ్యం అన్నారు.. ఇక, రొటీన్‌గా ఉంటే ఏడాది అవుతుంది.. మరో నాలుగేళ్లు కూడా గడిచిపోతాయి అన్నారు. ఈ ప్రభుత్వం.. సంక్షేమం.. అభివృద్ధి.. సుపరిపాలన... ఈ మూడు గుర్తుండాలి.. ప్రజలు ఆనందంగా ఉండాలంటే సంక్షేమం కావాలి.. పెన్షన్ల విషయంలో ప్రభుత్వం చాలా ఉదారంగా ఉంది.. కేవలం పెన్షన్ల కోసం ఏడాదికి 33 వేల కోట్లు అవుతోందని వెల్లడిరచారు. అమరావతి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. ప్రజల్ని ప్రోగ్రెస్ లో భాగస్వామ్యం చేయాలన్నారు.. 20 లక్షల మందికి సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు- చేస్తాం.. ఎట్టి పరిస్థితుల్లో కలెక్టర్లు.. సోలార్ రూఫ్ టాప్ పై దృష్టి పెట్టాలన్నారు.. ప్రీ మాన్‌సూన్ పోస్ట్ మాన్‌సూన్ పై దృష్టి సారించాలి.. ప్రతి జిల్లా కలెక్టరు అరకు కాఫీ పై ఫోకస్ చేయాలన్నారు.. మరోవైపు, మే నెలలో తల్లికి వందనం ఇస్తాం.. త్వరలో విధి విధానాలు వస్తాయని తెలిపారు. 26 జిల్లాల కలెక్టర్ల పెర్ఫామెన్స్ పై సవిరీక్ష జరుగుతుందన్నారు. స్వర్ణాంధ్ర 2047.. వికసిత్ భారత్ పై ప్రధాని నరేంద్ర మోడీ దృష్టి పెట్టారు. అందుకు అనుగుణంగా 175 నియోజకవర్గాలకు విజన్ డాక్యుమెంట్‌లు ఉంటాయన్నారు.. ఎమ్మెల్యే ఆ నియోజకవర్గానికి చైర్మన్ గా ఉంటారని తెలిపారు. సీఎం చంద్రబాబు గత పాలనతో విసిగి మాకు విస్తృత మద్దతు ఇచ్చారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించే పక్రియ చేపట్టాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలకు అందాలని అన్నారు. మే నెలలో తల్లికి వందనం పథకం ప్రారంభిస్తాం. రూ.15 వేల చొప్పున.. ఎంత మంది పిల్లలుంటే అంతమందికి ఇస్తాం. పాఠశాలలు తెరిచేలోగా ఈ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తాం. అయోమయంలో పడేసిన పోలవరం ప్రాజెక్టును గాడిన పెట్టాం. రాజధాని అమరావతి ప్రాజెక్టును 2027లోగా పూర్తి చేస్తాం. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ వంటి సంస్థల నుంచి ఆర్థిక సహకారం తీసుకుంటున్నాం. ల్యాండ్ మానిట్కైజేషన్ ద్వారా ఈ అప్పులు తీర్చేస్తామని అన్నారు. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ప్రణాళికలు చేరాల్సిందే. జీఎస్‌డీపీ, జీవీఏలతో పాటు- తలసరి ఆదాయం కూడా గణనీయంగా పెంచాలి. వచ్చే ఏడాదికి 15 శాతం ప్లస్ జీఎస్‌డీపీ సాధించేలా కలెక్టర్లు కృషి చేయాలి. వ్యవసాయం, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. కార్యక్రమంలో మంత్రులు, సిఎస్, ఇతర ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

ఛత్తీస్‌గఢ్‌లో ఐదుగురు మావోల మృతి

మొదటి పేజీ తరువాయి...

అందుకున్నట్లు బీజాపూర్ ఎస్పీ గౌరవ రాయ్ తెలిపారు. దంతివాడ డి ఆర్ జి, బస్టర్ ఫైటర్స్, మావోయిస్టు వ్యతిరేక బృందం ఆపరేషన్ కు బయలుదేరిందని, మంగళవారం ఉదయం నుండి కాల్పులు ప్రారంభమయ్యాయని ఎన్కౌంటర్ అనంతరం సెర్చ్ ఆపరేషన్ లో ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు. మరో ఇద్దరు సభ్యులుగా గుర్తించినట్లు దంతేవాడ రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ కమలోచన్ కశ్యప్ తెలిపారు. గాలింపు చర్యలు పూర్తి అయిన తర్వాత పూర్తి సమాచారం అందిస్తామని తెలిపారు. బస్త ర్ అభివృద్ధి కోసం భద్రతా దళాలు మావోయిస్టుల ఏరివేత కోసం డి ఆర్ జి, యస్ టి యఫ్, బస్తర్ ఫైటర్స్, ఐ టి బి పి, సి ఎ ఎఫ్, కోబ్రా, సిఆర్పిఎఫ్ దళాలు అంకిత భావంతో పనిచేస్తున్నాయని బస్తర్ రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ సుందర్ రాజ్ పట్వా పేర్కొన్నారు. దీని ఫలితంగా 83 రోజుల్లో 100 మావోయిస్టులను హతమార్చి నట్లు పేర్కొన్నారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు.

ఎస్ఎల్‌బీసీ ఘటనలో మరో మృతదేహం

మహబూబ్‌నగర్, మార్చి 25(నిఘా న్యూస్) ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో గత ఫిబ్రవరి 22న టన్నెల్ నందు ప్రమాదం జరుగగా ఎనిమిది మంది కార్మికులు, ఇంజనీర్లు, మిషన్ ఆపరేటర్లు చిక్కుకొని జలసమాధి అయ్యారు. ప్రమాదం జరిగిన నాటి నుంచి పలు రెస్క్యూ టీంలు రేయింబవళ్లు వారి ఆచూకీం కోసం పనిచేస్తున్నాయి. ఈ కమ్రంలోనే మరో కార్మికుడి మృతదేహం ఆచూకీ లభ్యమైనది. టన్నెల్‌లో సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ సిబ్బందికి టిబిఎం మిషన్ కింద కన్వేయర్ బెల్టు డ్రమ్‌కు 40 మీటర్ల దూరంలో మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. టన్నెల్ నందు మినీ జెసిపి ద్వారా శిథిలాలు తొలగించడం, మట్టి బురదను బయటకు పంపడం సహాయక చర్యలు కొనసాగుతుండగా శిథిలాల కింద మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. అట్టి మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉండడం, ఆ ప్రదేశం భరించలేని దుర్వాసన వస్తుండడంతో మిగిలిన ఆరుగురి మృతదేహాలు కూడా అదే ప్రదేశంలో ఉండే అవకాశం ఉంటుందని అనుమానిస్తున్నారు. రెస్క్యూ బృందాలు దుర్వాసన వస్తుండడంతో స్ప్రే బాటిల్స్ తీసుకొని లోపలికి వెళ్లారు. మృతదేహాన్ని బయటకు తీయడానికి టిబిఎం మిషన్ పరికరాలు గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించడం, మృతదేహం చుట్టూ భారీగా పేరుకుపోయిన శకలాలు, మట్టి బురద తొలగించడం లాంటి సహాయక చర్యలు వేగవంతం చేసి మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. మృతుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్ కుమార్‌గా గుర్తించారు. అనంతరం డెడ్‌బాడీని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శవపరీక్ష అనంతరం డెడ్‌బాడీని మనోజ్ కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.

డిజిటల్ హెల్త్ కార్డుల ఊసేది?

మొదటి పేజీ తరువాయి...

పనిచేస్తామన్నారు. ఆధార్ నెంబర్ తరహాలో ఒక్కో పౌరుడికి స్మార్ట్ కార్డు వంటి హెల్త్ ప్రొఫైల్ కార్డు ఇస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన చికిత్స అందించేందుకు వీలుగా డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డును ప్రత్యేక నంబర్‌తో అనుసంధానం చేయనున్నారు. హెల్త్ ప్రొఫైల్ కార్డుపై ఉన్న నెంబర్ గానీ పేరు గానీ ఎంటర్ చేయగానే ఆ వ్యక్తికి సంబంధించిన వైద్య సేవల వివరాలు తెలుస్తాయి అన్నారు. దీని వల్ల వారు ఏ వైద్యుడిని సంప్రదించినా వారివారి ఆరోగ్య స్థితిగతులను వెంటనే తెలుసుకునే వీలు ఉంటుందని.. మెరుగైన వైద్యసేవలు పొందేందుకు కూడా ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. కానీ ఏడాది గడిచింది. దీనిపై అడుగు ముందుకు పడలేదు. కనీసం చర్చ లేదు. ఎక్కడా కార్యాచరణ కానరావడం లేదు.

ఆలయ ప్రసాదాలపై జీఎస్టీ ఎత్తివేత

న్యూఢిల్లీ మార్చి25 (నిఘా న్యూస్) కొత్త ఆదాయపు పన్ను బిల్లును పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చర్చకు చేపట్టనున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రకటించారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025పై చర్చలకు నిర్మలా సీతారామన్ సమాధానం ఇస్తూ, ఫిబ్రవరి 13న సభలో ప్రవేశపెట్టిన కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రస్తుతం సెలెక్ట్ కమిటీ పరిశీలిస్తోందని తెలియజేశారు. సెలెక్ట్ కమిటీ, తన నివేదికను పార్లమెంట్ తదుపరి సమావేశాల మొదటి రోజు సమర్పించవలసి ఉంది. 'మేము దానిని వర్షాకాల సమావేశాల్లో చేపడతామని మంత్రి తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సాధారణంగా జూల్కిలో మొదల్కి ఆగస్టు వరకు సాగుతుంటాయి. కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఆమోదం పొందిన తరువాత డిజిటల్ రికార్డును కూడా మదింపునకు పరిగణనలోకి తీసుకోనున్నట్లు- సీతారామన్ చెప్పారు. 1961 చట్టంలో డిజిటల్ ప్రస్తావన లేనందున అది తరచు వివాదాస్పదం అవుతోందని, జనం కోర్టును ఆశ్రయించి, పాస్‌కోడ్‌ను పంచుకోకుండా రక్షణ కోరుతున్నారని ఆమె తెలిపాను. 'అందువల్ల డిజిటల్ ఒక వివాదంగా మారుతోంది. ఇప్పుడు ఉన్న ఆ లోటును కొత్త ఆదాయపు పన్ను బిల్లులో భర్తీ చేస్తున్నాం. బిల్లు సెలెక్ట్ కమిటీ- ముందు ఉందని ఆమె చెప్పారు. తనిఖీ, స్వాధీనం కేసుల్లో ఆన్‌లైన్ ట్రేడిరగ్, పెట్టుబడి ఖాతాలు సహా వర్చువల్ డిజిటల్ స్పేస్, కంప్యూటర్ సిస్టమ్‌ల అందుబాటు- కోడ్‌ను అధిగమించే అధికారాలను పన్ను అధికారులకు కొత్త బిల్లు దత్తం చేస్తుంది. 1961 ఆదాయపు పన్ను చట్టం పరిమాణంలో సగం ఉన్న సరళీకృత ఆదాయపు పన్ను బిల్లు దావా అవకాశాన్ని, కొత్త అన్వయాన్ని కనిష్ఠ స్థాయికి చేర్చడం ద్వారా పన్నును కచ్చితత్వం చేస్తుందని ఆదాయపు పన్ను శాఖ ఇంతకు ముందు తెలియజేసింది. తయారీ రంగానికి ఊతం ఇచ్చేందుకు, ఎగుమతులను ప్రోత్సహించేందుకు, సామాన్యులకు ఉపశమనం కలిగించేందుకే కస్టమ్స్ సుంకాలను హేతుబద్ధీకరిస్తామని నిర్మలాసీతారామన్ వివరించారు. వస్తు, సేవల పన్ను నుంచి ప్రసాదాన్ని మినహాయిస్తున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు.

35 సవరణలతో... లోక్‌సభలో ఆర్థిక బిల్లుకు ఆమోదం

ఇక రాజ్యసభలో ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరగనున్నది

న్యూఢిల్లీ మార్చి 25(నిఘా న్యూస్) ఆన్‌లైన్ ప్రకటనలపై 6 శాతం డిజిటల్ పన్నును రద్దు చేయడంతో పాటు 35 ప్రభుత్వ సవరణలతో ఫైనాన్స్ బిల్లు 2025ను లోక్ సభ ఆమోదించింది. దీంతో బడ్జెట్ ఆమోదం పక్రియ లోక్‌సభలో పూర్తయింది. ఇక రాజ్యసభలో ఫైనాన్స్ బిల్లు పై చర్చ జరగనున్నది. రాజ్యసభ కూడా ఆమోదిస్తే 2025-26 బడ్జెట్ ఆమోదం పక్రియ పూర్తయినట్లే.. 2025 ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికి కేంద్రం స్పాన్సర్ చేస్తున్న పథకాలకు రూ 5,31,850.21 కేటాయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ కేటాయింపు రూ. 4,15,356.25 కోట్లు-మాత్రమే. కేంద్ర ప్రభుత్వ రంగ పథకాలకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 16.29 లక్షల కోట్లు- కేటాయించారు. కొత్త ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాల వాటా, గ్రాంట్లు-, రుణాలు, కేంద్రం ప్రాయోజిత పథకాల కింద విడుదల చేసే మొత్తంతో సహా రాష్ట్రాలకు బదిలీ అయ్యే నిధులు రూ. 25,01,284 కోట్లు-. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు- 4.4శాతంగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు- 4.8 శాతంగా అంచనావేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్థూల జాతీయ ఉత్పత్తి (జిడిపి) రూ. 3,56,97,923 కోట్లు-గా అంచనా వేశారు. జాతీయ గణాంక సంస్థ విడుదల చేసిన ఈ ఆర్థిక సంవత్సరానికి సవరించిన అంచనాల ప్రకారం జిడీపీ రూ. 3,24,11,406 కోట్లు-. అంటే కొత్త ఆర్థిక సంవత్సరంలో జిడిపీ 10.1 శాతం ఎక్కువగా ఉంటుందని అంచనా.

జమిలి ఎన్నికల జేపీసీ గడువు పొడిగింపు

మొదటి పేజీ తరువాయి...

ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ అధ్యక్షతన వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై మోడీ ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా బీజేపీ ఎంపీ, మాజీ న్యాయశాఖ మంత్రి పిపి చౌదరి అధ్యక్షతన 39 మంది సభ్యుల జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు- చేశారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఖర్చుచ, సమయం ఆదా అవుతాయని ప్రభుత్వం చెబుతోంది. అయితే ప్రతిపక్షాలు మాత్రం అంగీకరించడం లేదు. తాజాగా జెపిసి చైర్మన్, భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఎంపి పిపి చౌదరి గడువు హెచ్చింపు కోసం తీర్మానాన్ని లోక్‌సభలో ప్రతిపాదించారు. సభ మూజువాణి వోటుతో తీర్మానానికి ఆమోదం తెలిపింది. రాజ్యసభ నుంచి ఒక కొత్త సభ్యుని కమిటీ-లో చేరుస్తున్నట్లు- లోక్‌సభ సెక్రటరీ జనరల్ సభకు తెలియజేశారు. రాజ్యసభ నుంచి వైసిపి ఎంపి వి విజయసాయి రెడ్డి రాజీనామాతో 39 మంది సభ్యుల కమిటీలో ఒక ఖాళీ ఏర్పడిరది.జమిలి ఎన్నికలపై జెపిసిని గత శీతాకాల సమావేశాల్లో ఏర్పాటు- చేశారు. కమిటీ- కాలపరిమితి ప్రస్తుత సమావేశాల చివరి వారం మొదటి రోజున ముగియవలసి ఉన్నది. కాగా, రానున్న వర్షాకాల సమావేశాల చివరి వారంలో తొలి రోజు వరకు కమిటీ గడువును సభ పొడిగించింది. 39 మంది ఎంపిలతోఏర్పాటు- చేసిన జెపిసి ఈ బిల్లును అధ్యయనం చేస్తోంది. కమిటీలో లోక్‌సభ నుంచి 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది సభ్యులు ఉన్నారు. వాస్తవానికి కమిటీ- కాలపరిమితి ఏప్రిల్ 4న ముగియనున్నది. బిల్లుపై చేయవలసిన పని ఇంకా మిగిలి ఉందని అధికార వర్గాలు వెల్లడిరచిన నేపథ్యంలో జెపిసి గడువు పొడిగించే తీర్మానానికి లోక్‌సభ మంగళవారం ఆమోదం తెలియజేసింది.

మరో నాలుగేళ్లలో... ప్రతి ఒక్కరికి సొంతిల్లు

మొదటి పేజీ తరువాయి...

నీటి ఎద్దడి ఎదుర్కోవడంలో హేతుబద్ధంగా పనిచేయాలని, అప్పుడే ప్రజలు మన పనులను హర్షిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కలెక్టర్ల సమావేశంలో పీఎం సూర్య ఘర్ పథకంపై కూడా సీఎం చంద్రబాబు సవిరీక్షించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ యూనిట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆ ప్రకారం ఈ ఏడాది ఏపీలో 20 లక్షల రూఫ్ టాఫ్ సోలార్ యూనిట్లు- ఏర్పాటు- చేసే దిశగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ విషయంలో ఎమ్మెల్యేలు, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తమ ప్రభుత్వంలో బడుగుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పీ4లో భాగంగా సమాజంలో అట్టడుగున ఉన్న పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. డ్వాక్రా, మహిళా సంఘాల ద్వారా పేదలను గుర్తించి వారి సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలను ఆర్థికంగా ఉన్నత స్థితికి తీసుకొచ్చేందుకు వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్ ప్రెన్యూర్ నినాదాన్ని ముందుకు తీసుకొచ్చామన్నారు. గిరిజన సంక్షేమంలో భాగంగా ఆరకు కాఫీని ప్రోత్సహించాలని నిర్ణయించామని స

చంద్రగిరి ఎమ్మెల్యేకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

దేవాలయంలో పూజలు, అన్నదానం చేసిన మహిళా కార్యకర్తలు

చంద్రగిరి, మార్చి 25 (నిఘా న్యూస్): తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం స్థానిక ఆనందగిరిపై వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,సుధా రెడ్డి దంపతులకు పెళ్లిరోజు సందర్భంగా వారి పేరు మీద టిడిపి మహిళా కార్యకర్త మీన,స్థానిక మహిళలతో కలిసి మంగళవారం అర్చన చేసి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అనాధలకు అన్నం ప్యాకెట్లను పంపిణీ చేశారు. పెళ్లిరోజు సందర్భంగా పలువురు పులివర్తి సుధారెడ్డికి,చంద్రగిరి ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలియజేశారు.

పదవి విరమణ అనంతరం ప్రజాసేవలో గడపాలి

ఎన్ ఎఫ్ సి ఉద్యోగి పదవి విరమణ ఉత్సవంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

సైనిక్ పురి, మార్చి 25 (నిఘా న్యూస్): ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం డాక్టర్ హోమి జె బాబా కన్వెన్షన్ సెంటర్ ఈసీఐఎల్ లో జరిగిన చర్లపల్లి డివిజన్ కి చెందిన గడ్డం ముక్తేశ్ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని ఆయనను సన్మానించారు. ఈ సందర్భగా ఎన్ ఎఫ్ సి నందు ఆయన చేసిన సేవలు అభినందనీయమని ఆయన అన్నారు. పదవి విరమణ అనంతరం ప్రజా సేవలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు నేమూరీ మహేష్ గౌడ్, రహీం ,రాజిరెడ్డి, రమేష్, జై, ప్రసాద్, శ్రీ శైలం, అనిల్, సంపత్, చిన్న, బాలాజీ, రఘు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షానికి తంటి కొండలో నేలకొరిగిన పంట పొలాలు

దెబ్బతిన్న పంటను పరిశీలించిన టిడిపి నేతలు

జగ్గంపేట, మార్చి 25 (నిఘా న్యూస్): జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం తంటికొండ గ్రామంలో సోమవారం సాయంత్రం కురిసిన అకాల వర్షాలకు వరి పంట పొలాలు నేల కు వరిగాయి. భారీ పంట నష్టం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ వెంటనే స్పందించి ఎమ్మార్వో ను, వ్యవసాయ శాఖ అధికారులను, వీఆర్వోను పంట నష్టాలను అంచనా వేసి పంట పొలాలను పరిశీలించాలని ఆదేశించడంతో మంగళవారం నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బదిరెడ్డి అచ్చన్న దొర, బదిరెడ్డి బాబి, నాగం వెంకటపతి, గేడ్డం బాబు తదితరులు పాల్గొన్నారు.

మల్లవరంలో నాటు సారా నిర్మూలనపై సదస్సు

కోరుకొండ, మార్చి 25 (నిఘా న్యూస్): గోకవరం మండలం మల్లవరం గ్రామంలో నాటు సారా నిర్మూలన నవోదయం 2.0 లో భాగంగా మంగళవారం అసిస్టెంట్ కమిషనర్ ప్రొఫెషన్ ఎక్సైజ్ తూర్పుగోదావరి గోదావరి జిల్లా రాజమహేంద్రవరం శివ ప్రసాద్ పర్యవేక్షణలో గ్రామస్తులకు, నాయకులకు, నాటు సారా నిర్మూలన కోసం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎన్ ఫోర్స్ మెంట్ అసిస్టెంట్ ప్రొఫెషన్ ఎక్సైజ్ సూపర్డెంట్ వినీషా, కోరుకొండ ఎక్సైజ్ సీఐ జె. శ్రీనివాస్ బాలాజీ, ఎస్సై, సిబ్బంది, మల్లవరం గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు1,2 జనసేన గ్రామ అధ్యక్షులు, మహిళలు విఆర్వో సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ గ్రామములో నాటు సారా నిర్మూలనకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

జలమండలి ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం

హాజరైన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్

మౌలాలి, మార్చి 25 (నిఘా న్యూస్): మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని హెచ్ బీ కాలనీ సెయింట్ పాల్స్ పాఠశాలలో హైదరాబాద్ జలమండలి వారి సహకారంతో నిర్వహించిన ప్రపంచ నీటి దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ నీటి సంరక్షణ గురించి విద్యార్థులకు వివరించారు. నీటిని వృథా చేయొద్దన్నారు. నీటి సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ ఇళ్లలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని వర్షపు నీటిని వృథా పోకుండా నిల్వ చేసుకోవాలని కోరారు. మాజీ సిఎం కెసిఆర్ కాళేశ్వరం అనే గొప్ప కట్టడం ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తాగు, సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసిన ఘనత కేసీఆర్ దేనిని అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు నీటిని ఎలా ఉపయోగించాలి మానవ మనుగడకు నీటి ప్రాధాన్యతను గూర్చివ్యాసరచన పోటీలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు డివిజన్ వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. నీటి సంరక్షణపై నినాదాలు చేస్తు ర్యాలీ నిర్వహించారు.

కార్యక్రమంలో హైదరాబాద్ జలమండలి డీజీఏం సతీష్, ఏజీఏం వేణుగోపాల్, స్థానిక నాయకులు వెంకటచారి, మల్లేష్ గౌడ్, చంద్రశేఖర్, మురళీకృష్ణ పాఠశాల ప్రిన్సిపల్ సత్తిరెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీరామ కాలనీ సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం

సమస్యలు పరిష్కరించాలని అందెల శ్రీరాములకు బీజేవైఎం నేతల వినతి

జల్ పల్లి, మార్చి 25 (నిఘా న్యూస్): జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ కాలనీలో కాలనీ సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని జల్ పల్లి మున్సిపాలిటీ బీజేవైఎం నాయకులు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ కు ఫిర్యాదు చేశారు. మహేశ్వరం నియోజకవర్గం బిజెపి కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ ను బీజేవైఎం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామ కాలనీలో అనేక సమస్యలు తిష్ట వేశాయని, అభివృద్ధికి ఆమడ దూరంలో శ్రీరామ కాలనీ ఉందని తెలిపారు. జల్ పల్లి మున్సిపాలిటీలో సుమారు 50 కాలనీలలో వసూలయ్యే పన్నులలో ఒకే ఒక్క శ్రీరామ కాలనీలో 100శాతం ప్రజలు పన్నులు పూర్తిగా చెల్లిస్తారు. కానీ అధికారులు మాత్రం ఇక్కడి సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, ఇరుకు రోడ్లతో ప్రజలు ప్రయాణానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని అందెల శ్రీరాములకు తెలిపారు. కాలనీలో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను తెలుసుకొని అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి

చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జల్పల్లి మున్సిపాలిటీ బీజేవైఎం అధ్యక్షులు పెబ్బేటి నాగార్జున బీజేవైఎం అధ్యక్షులు పెబ్బేటి నాగార్జున, బిజెపి ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు బోడ హరికృష్ణ ,బీజేవైఎం ప్రధాన కార్యదర్శి మురళి, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి సుమిత్ బీజేవైఎం కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమీర్ పేట ఆసుపత్రిలో వైద్య సేవలు సంతృప్తికరం

కాయకల్ప బృందం సభ్యులు డాక్టర్.ప్రియాంక

హైదరాబాద్, మార్చి 25 (నిఘా న్యూస్): కాయకల్ప బృందం సభ్యులు సంగారెడ్డి జిల్లా మిర్జాపూర్ కమ్యూనిటీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంకతో పాటు సభ్యులు నగరంలోని అమీర్ పేట్ పట్టణ సామాజిక ఆరోగ్య కేంద్రానికి సందర్శించి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావు ఫ్, ఆర్ ఎం ఓ డాక్టర్ వినాయక్ తో కలిసి అన్ని వైద్య విభాగాలను కలియతిరిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాయకల్ప ఎంపికలో భాగంగా ఆరోగ్య కేంద్రంలోని అన్ని వైద్య విభాగాలలో రోగులకు అందుతున్న వైద్య సేవలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి నేరుగా రోగులకు అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రసూతి గది, అత్యవసర చికిత్స వైద్య విభాగం, ఓపి వైద్య విభాగం, తదితర వైద్య విభాగాలను పరిశీలించడం జరిగిందని వెల్లడించారు. అన్ని విభాగాల్లో జాతీయ ఆరోగ్య నాణ్యత ప్రమాణాలతో వైద్య సేవలు అందించడం సంతృప్తికరంగా ఉందని కితాబిచ్చారు. అదేవిధంగా ఆసుపత్రి పరిశుభ్రత పరిశీలించడం జరిగిందని అన్నారు. ఆసుపత్రి పరిశుభ్రత విషయంలో సైతం పరిశుభ్రత కార్మికులు ఆసుపత్రి పరిసరాలు అన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నారని

స్పష్టం చేశారు. ఆసుపత్రిలోని అన్ని వైద్య విభాగాలలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని పరిశీలనలో తేలిందని తెలిపారు. అన్ని ఆరోగ్య విషయాలను క్రోడీకరించి నివేదికను సిద్ధం చేసి, సిద్ధం చేసిన నివేదికను వైద్య శాఖ ఉన్నతాధికారులకు సమర్పించడం జరుగుతుందని వివరించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నందున ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావుఫ్ పారిశుద్ధ్య కార్మికుల పని విషయంలో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు, నర్సింగ్ సూపరింటెండెంట్ సుమిత్ర, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్స్ రేవతి, శానిటేషన్ సూపర్వైజర్ ఇమ్రాన్, డైటేషన్ తిరుమలేష్, నర్సింగ్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్

మనోహరాబాద్, మార్చ్ 25 (నిఘా న్యూస్): మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపును నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజు వారి అనుచరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యులు మాట్లాడుతూ పేద ప్రజలకు ఊరట కలిగించేందుకు చేయుత అందించేందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు సేవలందిస్తున్నారన్నారు. ముప్పిరెడ్డిపల్లి గ్రామంలోని నాయకులు గ్రామ ప్రజలు ఈ వైద్య శిబిరానికి పూర్తి సహకారాన్ని అందించారని తెలిపారు. అంతేకాకుండా టీఎస్ ఇండస్ట్రీస్ వారు ఆర్థిక సహాయాన్ని అందించి మాకు బాసటగా నిలిచారని అభివర్ణించారు. అంతే కాకుండా బిజెపి నాయకులు నత్తి మల్లేష్ మాట్లాడుతూ మనోహరాబాద్ మండలంలో ప్రథమంగా కాళ్ళకల్, కొండాపూర్ గ్రామంలో ప్రారంభించారన్నారు మంగళవారం ముప్పిరెడ్డిపల్లిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు వైద్య సేవలను అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ వైద్య బృందానికి

మండల పరిధిలో మా తరపున సహాయ సహకారాలను ఎల్లవేళలా అందిస్తామని మరికొన్ని వైద్య క్యాంపులను వివిధ గ్రామాలలో నిర్వహించాలన్నారు, ఇందులో రెడ్ క్రాస్ వైద్య బృందం, స్థానిక వైద్య బృందం, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ వినియోగదారులకు ఉగాది కానుక

ఏప్రిల్ 1 నుంచి సన్న బియ్యం పంపిణీకి ఏర్పాట్లు

పెబ్బేరు, మార్చి 24 (నిఘా న్యూస్): ఉగాది పండగ పురస్కరించుకుని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు తీపి కబురు అందించింది. ఆహారభద్రత కార్డుదారులకు ఏప్రిల్ 1నుంచి సన్నబియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం డీలర్ల వద్ద నిల్వ ఉన్న దొడ్డుబియ్యం మొత్తం వెనక్కి పంపించాలని ఆదేశించింది. ఈ మేరకు అవసరమైన చర్యలు ముమ్మరం చేసింది. సర్కారు తాజా నిర్ణయంతో సన్నబియ్యం కొనుగోలు చేయలేని పేదలకు ప్రయోజనం చేకూరనుంది. అలాగే అక్రమంగా సాగుతున్న రేషన్ బియ్యం దందాకు చెక్ పడే అవకాశముంది. అక్రమ దందాకు చెక్ ఆహారభద్రత కార్డుదారులకు ప్రభుత్వం చౌకధరల దుకాణాల ద్వారా ఒక్కో వ్యక్తికి ఆరు కిలోల చొప్పున బియ్యం అందజేస్తోంది. ఇవి దొడ్డువి కావడంతో చాలా మంది వీటిని తినడానికి ఇష్టపడటం లేదు. అలాంటి వారు తమకు రావాల్సిన కోటా బియ్యంను డీలర్లకే కిలో రూ.13 నుంచి రూ.15 చొప్పున విక్రయించేస్తున్నారు. ఇలా కొనుగోలు చేసిన బియ్యంను డీలర్లు వ్యాపారులకు రూ.20 నుంచి రూ.22 చొప్పున విక్రయిస్తున్నారు. మరి

కొంతమంది బియ్యంను నెలల తరబడి నిల్వ చేసి తమ ఇంటి వద్దకు ఆటోలతో వచ్చే వారికి అమ్ముతున్నారు. పేదలకు అందాల్సిన ఈ రేషన్ బియ్యంను దళారులు, వ్యాపారులు కలిసి ఇతర రాష్ట్రాలకు లారీల్లో తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపంతో ఈ దందా యథేచ్ఛగా సాగతూ వస్తోంది. తాజాగా సన్నబియ్యం పంపిణీ ద్వారా ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట పడనుందనే అభి ప్రాయం వ్యక్తమవుతుంది. నాణ్యతపై సందేహాలు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా సన్న బియ్యం అందించే ప్రయత్నం చేసినప్పటికీ నాణ్యత కొరవడింది. రెండు, మూడు నెలల పాటు సరఫరా చేయగా అందులో నూకలు, తౌడు రావడంతో పేదలు వాటిని తినకుండా వ్యాపారులకు విక్రయించారు. ఈ క్రమంలో ప్రస్తుత ప్రభుత్వం పంపిణీ చేయనున్న బియ్యం నాణ్యతపై కార్డు దారుల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ప్రభుత్వం సన్నవడ్లకు రూ.500 బోనస్ అందజేసి కొనుగోలు చేయడంతో నాణ్యమైన బియ్యం వచ్చే అవకాశముందనే అభిప్రాయాన్ని అధికారులు వ్యక్తం చేస్తున్నారు. దీంతో పేదలకు మేలు చేకూరనుంది.



భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షులుగా పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఎన్నికైన సందర్భంగా జల్పల్లి మున్సిపాలిటీ బిజెపి నాయకుడు షేర్ సింగ్ యోగి ఆధ్వర్యంలో ఆయన నివాసానికి తరలివచ్చారు. రాజ్ భూపాల్ గౌడ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలాజీ, సంజు, గిరి, మహాదేవ్ బడప్ప పాల్గొన్నారు.

-పహాడీషరీఫ్, మార్చి 25 (నిఘా న్యూస్):

మహిళా మోర్చా రాష్ట్ర నేతను కలిసిన దత్తసాయి

చిలుకానగర్, మార్చి 25 (నిఘా న్యూస్): భారతీయ జనతా పార్టీ చిలుకానగర్ డివిజన్ శాఖకు నూతన అధ్యక్షులుగా డప్పు దత్తసాయి ఎన్నికైన సందర్భంగా బీజేపి రాష్ట్ర మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా. శిల్పా రెడ్డిని మంగళవారం బిజెపి చిల్కానగర్ అధ్యక్షులు డప్పు దత్తసాయి కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శిల్పారెడ్డి, దత్తసాయి ని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ బిజెపి సీనియర్ నాయకులు గోనె అంజయ్య, కంచర్ల భరత్ రెడ్డి, మడిపడిగ శ్రీనివాస్, పారుపాటి రాంరెడ్డి, కావాలి నర్సింహ తన్నీరు కొండల్ రావు, రాచకొండ శివకుమార్, పెరుమాళ్ శివ కుమార్, శ్రీనివాస్ చారి, రామకృష్ణ గౌడ్ సుమన్ నాయక్, చిన్నబోయిన అనిల్, నాంపల్లి అశోక్ ప్రజాపతి, వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాదంకిలో విద్యుత్ వినియోగదారుల సదస్సు

ఏఈ జీవన్ కుమార్ రెడ్డి

చంద్రగిరి, మార్చి 25 (నిఘా న్యూస్): తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం గాదంకి పంచాయతీ గాదంకి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గల రైతులకు విద్యుత్ సమస్యలపై సమావేశం విద్యుత్ శాఖ డివిజన్ ఇంజనీర్ జీవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఇంజనీర్ ప్రశాంత్ మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీటీసీ ఇరుగు గురుమూర్తి విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏ. ఈ జీవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గాదంకి గ్రామంలో లో-వోల్టేజ్ సమస్య,సిబ్బంది కొరత ఉన్నదని పేర్కొన్నారు. వీధిలైట్లు 24 గంటల పాటు వెలుగుతూ విద్యుత్తు దుబారా కావడం ట్రాన్స్ ఫారంలో ఫీజు,ట్రాన్స్ ఫారం కాలిపోవడం జరుగుతున్నాయి. అయినప్పటికీ సకాలంలో స్పందించి రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ ఇరుగు గురుమూర్తి మాట్లాడుతూ గ్రామంలో సోలార్ కరెంటు ఏర్పాటు చేయవలసిందిగా విద్యుత్ శాఖ అధికారులు కోరారు. కార్యక్రమంలో మదన్ మోహన్, అంజి,రైతులు రవి, సుబ్బయ్య, రాజు,సుదర్శన్, మోహన్, ప్రసాద్ పాల్గొన్నారు.

టిడిపి నేత ధనంజయలు మృతి

నివాళులు అర్పించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

చంద్రగిరి, మార్చి 25 (నిఘా న్యూస్): తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం కె.వడ్డేపల్లి పంచాయతీ పోలిరెడ్డిగారిపల్లి గ్రామానికి చెందిన టిడిపి అభిమాని చెన్నా ధనంజయలు అనారోగ్యంతో మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలుసుకున్నారు. మంగళవారం పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి,స్థానిక నాయకులతో కలిసి ధనంజయలు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని,ఆ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణమనేని సావిత్రి,బొల్లినేని మహేష్,మాజీ సర్పంచ్ శశికళ,అనంతనేని బాలాజీ నాయుడు,జగదీష్,సుధాకర్ నాయుడు,సురేష్, కూటమి ప్రభుత్వ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన వెంకటలక్ష్మి

కోరుకొండ, మార్చి 25 (నిఘా న్యూస్): రాజానగరం మండలంలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను మంగళవారం అందజేసిన జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి.

జెడ్పీ చైర్మన్ మజ్జిని పరామర్శించిన జక్కంపూడి

విజయనగరం, మార్చి 25 (నిఘా న్యూస్): విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు. మజ్జి శ్రీనివాస్ కుమారుడు కీర్తి శేషులు మజ్జి ఆదిత్య ప్రణీత్ బాబు గత కొంత కాలంగా అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఇటీవల కాలంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకుని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా కలిసి, శ్రీనివాస్ ను పరామర్శించి కుమారుడు ఆదిత్య ప్రణీత్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.

కాంగ్రెస్ నేత పుష్పలతను పరామర్శించిన మైనంపల్లి

మల్కాజిగిరి, మార్చి 25 (నిఘా న్యూస్): గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఐ ఎన్ నగర్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు పుష్పలత అనారోగ్యంతో బాధపడుతుంది. స్థానిక నాయకులు ద్వారా సమాచారం తెలుసుకొన్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మంగళవారం బాధితురాలు నివాసానికి వెళ్లి, ఆమెను పరామర్శించారు. ఆమెకు ధైర్యం చెప్పారు. ట్రీట్మెంట్ చేయిస్తానని,అలాగే తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీనిచ్చారు. అనంతరం అన్నపూర్ణ సొసైటీలో ప్రభు త్వ భూమి కబ్జాకు గురవుతుందని తెలిసి, వెంటనే స్పందించి కలెక్టర్, ఎమ్మార్వోతో ఫోన్లో మాట్లాడి చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మోహన్ రావు, లక్ష్మీకాంత్, సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

రాఘవరాజు పల్లెలో తితిదే ధార్మిక ప్రచారం

కొలిమిగుండ్ల, మార్చి 25 (నిఘా న్యూస్): తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల మండలం, రాఘవరాజు పల్లె గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం నందు ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మంగళవారం నుండి శనివారం వరకు ప్రతిరోజు స్థానిక భజన మండలిచే భజనలు, మూడు రోజులపాటు జయదేవానంద స్వామిచే ధార్మిక ప్రవచనాలు, శుక్రవారం ముక్కోటి దేవతా స్వరూపమైన గోపూజ, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. మొదటి రోజు శ్రీమద్రామాయణం విశిష్టతపై ప్రవచనం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎ.ఎరికెల రెడ్డి, ఎ.ఆదిరెడ్డి, ఎ.నారాయణ రెడ్డి, ఎ.గంగిరెడ్డి, ఎ.సాయి ప్రతాప్ రెడ్డి, బి. రాంబాబు, బి.రఘురామయ్య, బి.దస్తగిరి, ఎస్.శివాంజనేయులు, ఒ.రామసుబ్బయ్య, ఎ.భాస్కర్ రెడ్డి, ఎ.బాల నాగిరెడ్డి, ఎ. వెంకట్రామిరెడ్డి, ఒ.వెంకట సుబ్బయ్య, ఎస్.రామ్ కుమార్, టి.శ్రీనివాసులు,బి.బాల భూషణ్, యం.శ్రీనివాసులు, ఒ.శ్రీనివాసులు, యం.గోపాల్ రెడ్డి, ఎ.జనార్ధన్ రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జల్పల్లిలో ఇఫ్తార్ విందు

పహాడీషరీఫ్, మార్చి 25 (నిఘా న్యూస్): జల్పల్లి మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ జహంగీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్లు షేక్ అష్టల్, కెంచె లక్ష్మీ నారాయణ, శ్రీధర్ గౌడ్ ,నాయకులు బొర్ర జగన్ రెడ్డి, చింతకింది నవీన్ గౌడ్, ఇద్రిష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. ఇఫ్తార్ విందును ఆరగించిన అనంతరం నరసింహారెడ్డి మాట్లాడుతూ ముస్లింలు రంజాన్ ను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. సమాజంలో అందరూ కలిసిమెలిసి జీవించినప్పుడే మత సామరస్యం వెల్లి విరుస్తుందన్నారు.

నా ఇంటి స్థలాన్ని కబ్జా చేశారు

ఈస్ట్ జోన్ డిసిపికి ఫిర్యాదు చేసిన బాధితురాలు మంజుల



అంబర్ పేట, మార్చ్ 25 (నిఘా న్యూస్): తన తండ్రి తనకిచ్చిన 100 చదరపు గజాల ఇంటి స్థలాన్ని కొందరు కబ్జా చేసి అక్కడ నిర్మాణ పనులు చేపడుతున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని అంబర్ పేట ప్రేమ్ నగర్ బస్తీకి చెందిన బస్తీకి చెందిన గురువయ్య మంజుల పోలీసు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం తన తల్లి లక్ష్మమ్మతో కలిసి ఆమె ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామిని కలిసి ఫిర్యాదు చేసింది. తన తండ్రి వెంకటయ్య 40 ఏళ్ల క్రితం ప్రేమ్ నగర్ బస్తీలో 100 గజాల స్థలాన్ని కొని అక్కడ రేకుల ఇంటిని(2-3-645-/బి/27) నిర్మించారని ఆమె తెలిపింది. అక్కడే తాను తన చెల్లెలు, తమ్ముడు అక్కడే పుట్టామని, చిన్ననాటి నుండి ఆ ఇంట్లోనే ఉన్నామని ఆమె తెలిపింది. తన తండ్రి వెంకటయ్య 2011లో ఆ ఇంటిని స్థలాన్ని తన పేరున గిఫ్ట్ డీడ్ చేసి ఇచ్చారని మంజుల తెలిపింది. ఆ తర్వాత కొద్ది కాలానికి తన తండ్రి మరణించారని పేర్కొంది. తన తండ్రి మరణానంతరం తాను, తన తల్లి లక్ష్మమ్మ, సోదరుడు ప్రవీణ్, సోదరి రేవతిలు అదే ఇంట్లో ఉంటున్నానని తెలిపింది. ఆ తర్వాత తాను తన తమ్ముడు ప్రవీణ్ కు ఇంటి స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చానని మంజుల తెలిపింది. ప్రస్తుతం సీసీ కాపీలో కూడా తన సోదరుడి పేరే వస్తుందని ఆమె తెలిపింది. అయితే ప్రేమ్ నగర్ కు లత, రవి, సంతోష్, దత్తు, మహేష్ ల కన్ను తన ఇంటి పై పడిందని ఆమె వాపోయింది. తన ఇంటి పేరున వారు నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి తనను బెదిరించి ఆ ఇంటి స్థలాన్ని కబ్జా చేశారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయమై పలుమార్లు తాను అంబర్ పేట పోలీసులకు ఫిర్యాదు చేశానని, కానీ వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె తెలిపింది. ప్రస్తుతం కబ్జా చేసిన స్థలంలో లత తదితరులు ఇంటి నిర్మాణ పనులను చేపడుతున్నారని, తన స్థలములో నిర్మాణాలు ఎలా చేపడుతారని అక్కడికి వెళ్లి అడిగితే తనపై దాడులకు తెగబడుతున్నారని బాధితురాలు వాపోయింది. ఈ విషయంలో పోలీసు ఉన్నతాధికారులు ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని తనకు న్యాయం చేయాలని బాధితురాలు మంజుల విజ్ఞప్తి చేసింది.

ఎమ్మెల్సీని కలిసిన మాదాసి మదారి కురువలు

షాద్ నగర్, మార్చ్ 25 (నిఘా న్యూస్): మాదాసి కురువ మదారి కురువల సమస్యను శాసనమండలిలో ప్రస్తావిస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని మాదాసి కురువ మదారి కురువల్ల తాలూకా అధ్యక్షుడు సింధం విఠలయ్య ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఎమ్మెల్సీని కలుసుకొని తమ సమస్యను వివరించారు. ఉమ్మడి జిల్లాలో అనేక ప్రాంతాలతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో మాదాసి మాదారి కురువలకు ఎస్సీ ధ్రువీకరణ పత్రాలను అధికారులు జారీ చేశారని షాద్ నగర్ నియోజకవర్గంలో మాత్రమే సర్టిఫికెట్లు జారీ చేయడం లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి దృష్టికి తెచ్చారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అదే విధంగా ప్రస్తుత ప్రభుత్వంలో ఎమ్మెల్యే శంకరయ్య తదితరులు హామీ ఇచ్చినప్పటికీ కూడా ఇప్పటికి తమ సమస్య నెరవేరలేదని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్సీ

నవీన్ కుమార్ రెడ్డి వారి సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ వెంకటేష్ జిల్లా ఉపాధ్యక్షులు కోరే రాజు తాలుకా తాలూకా ప్రధాన కార్యదర్శి బండ కుమార్ మీడియా కన్వీనర్ మండల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

శాంతి నగర్ లో ఆక్రమ నిర్మాణాల జోరు

- **50 గజాల స్థలంలో బహుళ అంతస్తుల నిర్మాణం**
- **ఫిర్యాదు చేసినా పట్టించుకోని జిహెచ్ఎంసి**

అంబర్ పేట, మార్చ్ 25 (నిఘా న్యూస్): గోల్నాక శాంతి నగర్ బస్తీలో జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమ భవన నిర్మాణాలను జోరుగా చేపడుతున్న జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ - 16 టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ శాంతినగర్ బస్తీలోని ఇరుకైన సందుల్లో(గల్లీల్లో) ఒక వాహనం వెళితే మరో వాహనం వెళ్లేందుకు చోటు ఉండదు. అలాంటి సందు గొందుల్లో ప్రస్తుతం బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఈ బస్తీలో కొందరు ఇండ్ల యజమానులు 50 చదరపు గజాల స్థలంలో నాలుగంతస్తుల భవనాలను నిర్మిస్తున్నారు. నిబంధనల ప్రకారం స్లమ్ ఏరియా కిందికి వచ్చే ఈ బస్తీలో సదరు ఇంటి యజమానులు జి ప్లస్ టూ భవనాలను నిర్మించుకునే అవకాశం ఉంది. అయితే సదరు యజమానులు జి ప్లస్ టు తో పాటు అదనంగా మరో రెండంతస్తుల భవనాన్ని, పైన పెంట్ హౌస్ ను నిర్మిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇరుకు సందుల్లో ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా పార్కింగ్ కు స్థలం వదలకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. అదేవిధంగా నిర్మాణ పనుల్లో భాగంగా ఇసుక,ఇటికలు, కంకరను సందుల్లోనే డంప్ చేస్తూ ఉండడంతో స్థానికుల రాకపోకలకు సైతం ఇబ్బందిగా మారింది. ప్రస్తుతం శాంతినగర్ బస్తీలో 50 చదరపు గజాల స్థలంలో నాలుగు అంతస్తుల భవనం ఆపై పెంట్ హౌస్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. అలాగే లక్ష్మీ టాకీస్ చౌరస్తాకు సమీపంలో మరో ఇంటి యజమాని 50 చదరపు గజాల స్థలంలో నాలుగు అంతస్తుల భవనం ఆపై పెంట్ హౌస్ నిర్మాణ పనులు చేపడుతున్నారని వారు పేర్కొంటున్నారు. ఈ ఆక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

నౌకరీదో.. జంజీరే నహీ' నిరసన చేపట్టిన యువజన కాంగ్రెస్

హాజరైన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డి

బాలాపూర్, మార్చ్ 25 (నిఘా న్యూస్): కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయభాను ఆధ్వర్యంలో జరిగిన నౌకరిదో... జంజీరే నహీ అనే చేపట్టిన నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిగిరింత దయాసాగర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ యూత్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్, మహేశ్వరం మండల ప్రెసిడెంట్ రాజు గొల్లూరిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పారిశ్రామికవేత్తలైన అదానీ, అంబానీలకు దేశ సంపత్తి దోచిపెడుతూ, కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ భారత రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ ఏకఛత్రాధిపత్యంగా పాలించాలనే ధోరణితో నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. గతంలో బీజేపీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను తుంగలో తొక్కారని, యువతకు ఉద్యోగాలు రాకుండా చేసిందని సామాన్యునికి ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగం పెరిగిందని అన్నారు. బీజేపీ తీసుకుంటున్న వ్యతిరేక విధానవల్ల దేశం 20 ఏళ్ల వెనక్కి వెళ్లిందని ఆగ్రహం వ్యక్తం

చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం జనరల్ సెక్రటరీ సందీప్ రెడ్డి, బాలాపూర్ మండల ప్రెసిడెంట్ పార్వతి రవికాంత్ రెడ్డి, కందుకూరు మండల ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్, బాలాపూర్ మండల వైస్ ప్రెసిడెంట్ మరాఠీ నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పండుగల సందర్భంగా.. షాద్ నగర్ లో శాంతి సమావేశం

షాద్ నగర్, మార్చ్ 25 (నిఘా న్యూస్): రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లోని బుగ్గారెడ్డి గార్డెన్ లో షాద్ నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్ అధ్యర్యంలో రంజాన్, ఉగాది పండుగలను పురస్కరించుకొని శాంతి సమావేశం శాంతి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసీపీ రంగస్వామి, మున్సిపల్ కమీషనర్ సునీత రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శాంతి సమావేశం కు విచ్చేసిన హిందూ, ముస్లిం మతపెద్దలు, నాయకులు, యువకులు పాల్గొని హిందూ ముస్లిం ఐక్యత గురించి ప్రస్థావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాద్ నగర్ ఇప్పటివరకు ఎలాంటి మతపరమైన సంఘటనలు జరుగలేదని ఇక్కడ అందరు శాంతి, ప్రేమ, ఐక్యతతో ఉంటారని తెలిపారు. అందరు పండుగలను శాంతియుతంగా, ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని అన్నారు. ఇక్కడ హిందూ ముస్లిం లు గంగా జమున తహజీబ్ ల కలిసి మెలిసి ఉంటారని తెలిపారు.నేటి సమాజంలో మనుషులకు కావలిసింది మంచి బిహేవియర్ (ప్రవర్తన) కావాలని దాని వల్ల ఎలాంటి సంఘటనలు జరుగవని అన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ, మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ ముందుగా హిందూ, ముస్లిం సోదరులకు రంజాన్, ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగలకు పోలీస్, మున్సిపల్ శాఖ సహకారం ఎప్పుడు ఉంటుందని, ప్రతి ఏరియాలో పోలీస్ బందోబస్త్ నిర్వహిస్తామని అలాగే దేవాలయాలు, మస్జీద్ ల వద్ద లైట్లు, పరిశుభ్రత గురించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ శాంతి సమావేశంలో బీజేపీ నాయకులు

అందె బాబయ్య, బెంది మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,రబ్ జామి, ప్రశాంత్, సయ్యద్ మాసూద్ ఖాజీ, ఆశ్రఫ్ హుస్సేన్, జమ్మద్ ఖాన్, సర్వర్ పాషా, ముబీన్ గోరి,అసద్ అలీ,వీర్లపల్లి అన్వార్,మాజీ సర్పంచ్ సలీం, పెంటనోళ్ల నర్సింహా, బిలాల్, జఫర్, ఆమెర్, అజ్జు,మున్నా, యూనుస్, మహబూబ్, అలీమ్ సఖిబ్,తదితరులు పాల్గొన్నారు.

అంబర్ పేట డివిజన్ ప్రేమ్ నగర్ లో మంగళవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పర్యటించారు. పర్యటనలో భాగంగా బస్తీలో ఉన్న అమ్మవారి గుడి అభివృద్ధి గురించి ఆయన స్థానికులతో చర్చించారు.
-అంబర్ పేట, మార్చ్ 25 (నిఘా న్యూస్):

బండ బస్తీలో సమస్యల పరిష్కారానికి కృషి

అల్వాల్ కార్పొరేటర్ శాంతి రెడ్డి

అల్వాల్, మార్చి 25 (నిఘా న్యూస్): అల్వాల్ బండబస్తిలో నెలకొన్న మౌలిక సమస్యల పరిష్కారానికి తన శాయ శక్తులా కృషి చేస్తానని అల్వాల్ కార్పొరేటర్ శాంతి రెడ్డి అన్నారు. మంగళవారం ఆమె, జలమండలి అధికారులతో కలిసి, డివిజన్ పరిధిలోని బండబస్తిలో పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు తదితర సమస్యలను పరిష్కరించాలని స్థానికులు, కార్పొరేటర్ ను కోరారు.దీనికి ఆమె సానుకూలంగా స్పందించారు. సాధ్యమైనంత త్వరగా ఆయా సమస్యలను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి రెడ్డి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ చారి,శేఖర్,అరుణ్,సజ్జాద్ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీని ముట్టడించిన న్యాయవాదులు

అంబర్ పేట, మార్చ్ 25 (నిఘా న్యూస్): సీనియర్ న్యాయవాది ఇజ్రాయిల్ హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించి ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని అలాగే అడ్వకేట్ పరిరక్షణ చట్టం వెంటనే అమల్లోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు మంగళవారం ఉదయం అసెంబ్లీని ముట్టడించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు న్యాయవాదులను అరెస్టు చేసి కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి, సీనియర్ న్యాయవాది ఎల్. ప్రభాకర్ రెడ్డి న్యాయవాదులు దేవరుప్పుల శ్రీకాంత్, లక్ష్మణ్ యాదవ్, గంప వెంకటేష్, భార్గవ్ ,శివ, తదితరులు పాల్గొన్నారు.

లక్కవరం నూతన వివో అధ్యక్షురాలుగా సుగుణ

అనంతగిరి, మార్చి 25 (నిఘా న్యూస్): మండల పరిధిలోని లక్కవరం గ్రామాల్లో మండల మహిళా సమైక్య అధికారి సీసీ లక్ష్మి ఆధ్వర్యంలో నూతన అధ్యక్షురాలు ఎన్నిక జరిగింది.కాలపరిమితి ముగిసిన వివో అధ్యక్షురాలు తోపాటు గ్రూప్ అధ్యక్షురాలను మార్చాలని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సంఘ బంధం సమావేశం ఏర్పాటు చేసి నూతన వివో అధ్యక్షురాలుగా కూరపాటి సుగుణను ఎన్నిక చేసినట్లు సీసీ లక్ష్మి తెలిపారు.

భార్యతో గొడవ పడి ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఓ భర్త అదృశ్యం

మల్కాజిగిరి: మార్చి 25 (నిఘా న్యూస్): భార్యతో గొడవ పడి ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఓ భర్త అదృశ్య మైనాడు. నేరేడ్ మెట్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నేరేడ్మెట్ లో జేజే నగర్ కు చెందిన బి.వెంకటరావు వయసు 28 సంవత్సరాలు. లేబర్ గా పని చేసుకుంటూ గత కొంతకాలంగా ఇక్కడే నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో తన భార్య సునీతతో గొడవ పెట్టుకుని ఇంట్లో నుండి వెళ్లిపోయి నాడు. అతని ఫోను కూడా స్విచ్ ఆఫ్ వస్తుందని, తన ఆచూకీ ఎవరికైనా తెలిసినచో నేరేడ్ మెట్ పిఎస్ కు తెలియజేయాలని అదృశ్యమైన వెంకటరావు తల్లి బండారి పుష్ప కోరారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేరేడ్మెట్ ఎస్ ఐ సైదులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కార్మికులకు ఒక పూట పని కల్పించాలి

మున్సిపల్ కమిషనర్ కు సిఐటియు వినతి

అబ్దుల్లాపూర్ మెట్, మార్చ్ 25 (నిఘా న్యూస్): కార్మికులకు ఒక్క పూట కల్పించాలని కోరుతూ మంగళవారం పెద్దఅంబర్ పేట్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డికి సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఏర్పుల నరసింహ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుండి సిబ్బంది ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పనిచేస్తున్నారని ఇట్లా చేయడం వల్ల కార్మికులకి రావడం పోవడం కష్టంగా ఉందని అన్నారు. కావున కార్మికులు చేసేది ఎనిమిది గంటల పని కాబట్టి ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పని కల్పించాలని కమిషనర్ కు విన్నవించినట్టు తెలిపారు. కమిషనర్ సానుకూలంగా స్పందించారని అత్యవసరం ఉన్నప్పుడు పనికి రావాలని తెలిపారని ఏప్రిల్ ఒకటో తేదీ నుంది ఒకపూట పని కల్పిస్తామని చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియ నాయకులు మహేశ్ లింగస్వామి, జవాన్లు మైసయ్య నరసింహ మహిపాల్ జంగయ్య లింగస్వామి తరుణ్ సిబ్బంది పోచమ్మ ,లక్ష్మమ్మ , పోచయ్య రవి, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

మార్నేని ఫణిందర్ కు ఉద్యమకారుల సన్మానం

ఉప్పల్, మార్చి 25 (నిఘా న్యూస్): ఉద్యమకారుడు, తెలంగాణ జెఎసి ఉప్పల్ డివిజన్ మాజీ చైర్మన్ మార్నేని ఫణీంద్ర బీజేపీ ఉప్పల్ డివిజన్ ప్రెసిడెంట్ గా నియమింపబడిన సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఉప్పల్ నియోజక కమిటీ తరపున ఘనంగా సన్మానించారు. ఫణీంద్రకు అవకాశం కల్పించిన బీజేపీ మహిళమోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి, మాజీ ఎంఎల్ఏ బేతి సుభాష్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో రాగిరి మోహన్ రెడ్డి, కరాటే శ్రీరామ్, ఎమ్మార్పీఎస్ అంజి, కొమ్మగల వెంకటేశ్వర్లు, బొడ్డు శివ, బైరపాక సురేందర్, మల్కారి అశోక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి

ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత

మేడ్చల్, మార్చి 25 (నిఘా న్యూస్): మేడ్చల్ పట్టణంలోని జెవిఆర్ ఫంక్షన్ లో నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం నూతన మేడ్చల్ మండల, పట్టణ,యువజన మరియు మహిళ విభాగం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత,జిల్లా అధ్యక్షుడు బెలిదే రమేష్ గుప్త,జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేష్ ఆర్య వైశ్య సంఘం మాజీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చందా నాగ భూషణం గుప్తా, హాజరయ్యారు. వాసవి మాత చిత్ర పటానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అమరులైన ఆర్యవైశ్యులకు నివాళులు అర్పించారు.మేడ్చల్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన వీరమల్లు శ్రావణ్ గుప్తా, మున్సిపాలిటీ అధ్యక్షుడిగా సఖిలం చంద్రమౌళి గుప్తా, మేడ్చల్ మండల యువజన అధ్యక్షుడిగా బొమ్మ వెంకట్ గుప్తా,మహిళ అధ్యక్షురాలిగా రాగం సంగీత గుప్తాలతో పాటు కార్యవర్గంలో ఉన్న సభ్యులతో చందా నాగభూషనం గుప్తా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాపారాలకే పరిమితం కాకుండా సామాజిక ,రాజకీయాలతో పాటు అన్నిరంగాల్లో రాణించాలని అన్నారు .నిరుపేద వైశ్య కుటుంబాలకు చేయూత అందిస్తామని ఆమె తెలిపారు.మేడ్చల్ పట్టణంలో వాసవి మాత ఆలయ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉగాది పంచాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ధర్మపురి, మార్చి 25 (నిఘా న్యూస్): నియోజక వర్గంలోని ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన మూడు సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంపెల్లి పోచయ్య పార్టీ నాయకులతో కలిసి చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మల్లేశం, కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ భూక్య రాజేశం నాయక్, భూక్యా రాజేందర్ నాయక్, మ్యాకల కుమార్, మీనుగు స్వామి, బానోతు రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్నులు తగ్గించే వరకు పోరాటం ఆగదు

రిలే నిరాహార దీక్షకు సిద్ధమవుతున్న బిజెపి నేతలు

బాలాపూర్, మార్చ్ 25 (నిఘా న్యూస్): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇంటి పన్నులు పెంచారని, ప్రజలకు తలభారంగా మారిన ఈ పన్నులు తగ్గించే వరకు తమ పోరాటం ఆగదని బిజెపి నాయకులు స్పష్టం చేశారు. మంగళవారం మీర్పేట్, జిల్లెల్ గూడ బీజేపీ అధ్యక్షులు బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లెల్ గూడలో బీజేపీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 27న నిర్వహించబోయే రిలే నిరాహార దీక్షకు కార్యాచరణ ప్రకటిస్తూ మీర్పేట్ ప్రజలను నిరాహార దీక్షలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. మీర్పేట్ మున్సిపాలిటీకి ఇరుపక్కల ఉన్న జిహెచ్ఎంసి, బడంగ్పేట్ కార్పొరేషన్లలో రెంటల్ వాల్యూ ఆధారంగా నిర్ధారించి ఇంటి పన్నులను వసూలు చేస్తున్నారని, కానీ దానికి విరుద్ధంగా మీర్పేట్ మున్సిపాలిటీలో క్యాపిటల్ వ్యాల్యూ ప్రకారం ఇంటి పన్నులు విధించడంతో రాష్ట్రంలో లేని విధంగా నాలుగు నుంచి ఐదు రెట్లు పన్నులు అధికంగా చెల్లించవలసి వస్తుందని వారు అన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి వీటిపై పోరాడుతూనే ఉన్నామని, అప్పుడు అధికారంలో ఉన్న మంత్రి సబితా రెడ్డి హామీ ఇచ్చినా అది ఇప్పటివరకు నెరవేరలేదని, ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులే వినతి పత్రాలు ఇస్తున్నారని, అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు చేశారని మరి ఇప్పుడు వాళ్లు అధికారంలో వచ్చిన తర్వాత దాదాపు 15 నెలలు గడిచినా ఎటువంటి నిర్ణయం తీసుకోలేక చేతులెత్తేసారని తెలిపారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, మాజీ కార్పొరేటర్లు ఏ భీమరాజ్, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, కొంద్రు గౌరీ శంకర్, సీనియర్ నాయకులు గాజుల మధు, గడ్డం జగన్, స్థూల ప్రభాకర్, సిద్దాల శ్రీనివాస్ యాదవ్, ధ్యాసని తిరుపతిరెడ్డి, శ్యాంసుందర్, సత్తయ్య, మల్లికార్జున్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోండి

కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్

అంబర్ పేట, మార్చ్ 25 (నిఘా న్యూస్): గోల్నాక డివిజన్ లో ని తులసీ రాంనగర్(లంక) తదితర ప్రాంతాలలో దోమల నివారణకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కార్పోరేటర్ దూసరి లావణ్య గౌడ్ అన్నారు. మంగళవారం ఉదయం కార్పోరేటర్ ప్రజల కోరిక మేరకు తులసీరాంనగర్(లంక) బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీవాసులు ప్రధానంగా దోమల బెడదపై కార్పొరేటర్ కు ఫిర్యాదు చేశారు. బస్తీని ఆనుకొని నాలాలు, కాలువలు ఉండడం, అందులో పెరిగిన గుర్కపు డెక్కను, చెత్తాచెదారాన్ని తొలగించక పోవడంతో దోమలు విపరీతంగా పెరిగాయని, వాటి నివారణకు జీహెచ్ఎంసీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని బస్తివాసులు ఆరోపించారు. బస్తీలో ఫాగింగ్ అసలే చేయడం లేదని, ఎన్నోసార్లు అధికారులకు చెబితే నెలలో ఒకటి, రెండుసార్లు బస్తీకి ఫాగింగ్ మిషన్లు పంపిస్తున్నారని, వాటితో ఏమీ కావడం లేదన్నారు. అలాగే నాలాల్లో పూడిక తీయక పోవడంతో కూడా ఈ పరిస్థితి ఉందని పేర్కొన్నారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ దోమల బెడదతో బస్తీ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలిసి బస్తీలో పర్యటనకు వచ్చానని తెలిపారు. మున్సిపల్ శాఖను నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి దోమల నివారణకు కావాల్సిన ఫాగింగ్ మిషన్ల సంఖ్యను పెంచాలని కోరారు. దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోనేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు.

బాచుపల్లిలో అక్రమ నిర్మాణాలు

ఎన్ఎంసి కమిషనర్ కు రమణి మాల్యాల ఫిర్యాదు

కుత్బుల్లాపూర్, మార్చి 25 (నిఘా న్యూస్): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని, పొందిన అనుమతులకు కడుతున్న అంతస్తులకు పొంతనే లేదని ఆశా ఉమెన్ నెట్వర్క్ అధ్యక్షురాలు రమణి మాల్యాల ఆరోపించారు. మంగళవారం బాచుపల్లి సాయినగర్ సర్వే నెంబర్ 186 ప్లాట్ నెంబర్ 345, 344 నందు రెండు వేరువేరు అనుమతులు తీసుకొని ఒకే భవనంగా నిర్మించడమే కాకుండా జి ప్లస్ టు అనుమతులతో జిం5 అంతస్తుల అక్రమ నిర్మాణం, రోడ్డు ఆక్రమణపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రమణి మాల్యాల కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాచుపల్లి లోని సాయినగర్ సర్వే నెంబర్ 186, వార్డ్ నెంబర్ 345,344 నందు రెండు వేరువేరు అనుమతులు తీసుకొని ఒకే భవన నిర్మాణం చేయడం, జిం2 అనుమతులతో జిం5 అంతస్తుల అక్రమ నిర్మాణాలు, రోడ్డు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. 300 గజాల స్థలంలో ఐదంతస్తుల నిర్మాణం జరుగుతున్న మున్సిపల్ అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకోకుండా అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్నారని ఆరోపించారు. అక్రమ నిర్మాణలతో ప్రభుత్వ ఆదాయాన్ని కోల్పోవడమే కాకుండా వాటిని కొనుగోలు చేసే ప్రజలు మోసపోయే ప్రమాదముందని హెచ్చరించారు. అక్రమంగా అనుమతులకు విరుద్ధంగా అంతస్తులు నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, భవనాన్ని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకొని సరైన అనుమతులు తీసుకునే విధంగా ప్రోత్సహించడం వల్ల మున్సిపాలిటీకి ఆర్థిక వనరులు చేకూరే అవకాశం ఉంటుందని సూచించారు.

ప్రజల ప్రాణాలతో కేఎంసీ డాక్టర్ల చెలగాటం

- వైద్యాధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి
- బిఎస్పి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ కుమార్

వరంగల్, మార్చి 25 (నిఘా న్యూస్): వరంగల్ కేఎంసి ఆస్పత్రి లో ఆపరేషన్ థియేటర్ లో ఉండే బిన్స్ సర్జికల్ ఇన్స్ట్రుమెంట్స్ ఇది హాస్పటల్ లోనే ఆటో గ్లవింగ్ స్టెరిలేషణ్ చేయాలి కానీ కె ఎం సి హాస్పిటల్ లో ఆటో గ్లావింగ్ స్టెరిలైజేషన్ మిషన్ గత నెల రోజుల నుండి పనిచేయడం లేదు. ఈ నెల రోజుల నుండి కే ఎమ్ సి ఆపరేషన్ థియేటర్లో ఉండే బీన్స్ సర్జికల్ ఇన్స్ట్రుమెంట్స్ ఇవి 108 లో కే ఎమ్ సి నుండి ఎంజిఎంకు తీసుకువచ్చి ఎంజీఎం ఆపరేషన్ థియేటర్లో ఆటో గ్లావింగ్ స్టెర్లేషణ్ చేసి ఇక్కడ నుండి అక్కడికి తీసుకెళ్తున్నారు ఇది గత నెల రోజుల నుండి జరుగుతుంది 108 లో రోగాలతో ఉండే పేషెంట్స్ తో పాటు ఆపరేషన్ బిన్స్ తీసుకెళ్తున్నారు ఒక ఆపరేషన్ థియేటర్లో ఉండే బిన్స్ సర్జికల్ ఇన్స్ట్రుమెంట్స్ ఇంకో ఆసుపత్రికి తీసుకెళ్లకూడదు ఒకవేళ తీసుకెళ్లిన ఆపరేషన్ చేసుకునే వ్యక్తులు ఇన్ఫెక్షన్తో చనిపోయే ప్రమాదం ఉంది కె ఎం సి ఆపరేషన్ థియేటర్లో ఉండే బీన్స్ సర్జికల్ ఇన్స్ట్రుమెంట్స్ తో రోగులకు గుండె ఆపరేషన్లు కిడ్నీ ఆపరేషన్ చిన్నపిల్లలకు ఆపరేషన్స్ ఇలా ప్రతి ఒక్క ఆపరేషన్ చేస్తున్నారు. ఇలాంటి వస్తువులను వేరే ఆసుపత్రికి తీసుకెళ్లి ఆపరేషన్ చేస్తున్నారు. ఇలా ఆపరేషన్లు చేసే రూల్ అధికారులకు ఉందా తెలిసి కూడా డాక్టర్ల కు పట్టింపు లేదా కె ఎం సి ఆర్ ఎం ఓ మరియు ఎం జి ఎమ్ సూపర్డెంట్ వీళ్లకు తెలవదా..! ఆపరేషన్ థియేటర్లో ఉండే బీన్స్ సర్జికల్ ఇన్స్ట్రుమెంట్స్ తో పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులు ఒక ఆపరేషన్ థియేటర్ లో ఉండే బీన్స్ సర్జికల్ ఇన్స్ట్రుమెంట్స్ వేరే ఆసుపత్రిలో ఆపరేషన్ కు ఎలా వాడుతారు ఆపరేషన్ చేపించుకునే పేదవాళ్ల ప్రాణాల తో చెలగాటం ఆడుకునే అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి.

ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేసిన ఆశా వర్కర్లు

మేడ్చల్, మార్చి 25 (నిఘా న్యూస్): పోలీసుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ మేడ్చల్ పట్టణంలో ఆశా వర్కర్లు భారీ ర్యాలీ నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకులు నరేష్ మాట్లాడుతూ సోమవారం జరిగినటువంటి ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారని మహిళలని చూడకుండా ఇండ్లల్లోకి వెళ్లి ముందస్తు అరెస్టు చేయడం దారుణం అని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇస్తామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇన్సూరెన్స్ స్కీములను ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఆ హామీలను నిలబెట్టుకోవాలని చేసినటువంటి కార్యక్రమాన్ని కి పోలీసులను ఉపయోగించుకొని అడ్డుకోవడం దారుణమని అన్నారు. ఆశా వర్కర్లు తమ సొంత పనుల కంటే ప్రజల పని దైవంగా చేస్తున్నటువంటి వారు, అంతేకాకుండా కరోనా సమయంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉన్నటువంటి వారు ఆశ వర్కర్లు అని గుర్తు చేశారు. అలాంటి వారికి కనీస వేతనాలు ఇవ్వకుండా ఉద్యోగ భద్రత కల్పించకుండా ప్రమోషన్లు ఇవ్వకుండా నాన్చుడు ధోరణిని అవలంబిస్తుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు వసంత, రాజకుమారి, రాజమణి, యాదమ్మా, సునంద, మమతా, పద్మ, రజిత, లావణ్య, రాణి, అరుణ, ఫాయుమ్, అనిత, కల్పన తదితరులు పాల్గొన్నారు.

అభ్యాస కేంద్రాలుగా అంగన్వాడీలు

విశాఖపట్నం, మార్చి 25 (నిఘా న్యూస్): అంగన్వాడీ కేంద్రాలలో సమూల మార్పులు తీసుకువచ్చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని శిశు సంక్షేమ విశాఖపట్నం ప్రాజెక్ట్ డైరెక్టర్ జయ దేవి పేర్కొన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు పెందుర్తి మండలం పెందుర్తి ప్రాజెక్ట్ ఆఫీసు పోషణ అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. పీడీ మాట్లాడుతూ నూతన అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి చర్యలు తీసుకుంటా మని వివరించారు.

శబరిమల ప్రధాన తంత్రి బ్రహ్మశ్రీ స్వామి వారి రాక

శంషాబాద్ విమానాశ్రయంలో ఘనస్వాగతం

షాద్ నగర్/నందిగామ, మార్చ్ 25 (నిఘా న్యూస్): శబరిమల ప్రధాన తాంత్రి బ్రహ్మశ్రీ కంఠారు రాజీవారు స్వామి నీ శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో స్వాగతం పలికిన శ్రీసతిషన్ గిరిషన్ నాయర్ గురుస్వామి, అయ్యప్ప స్వామి భక్త సమాజం. నందిగామలో రేపు జరగబోయే అయ్యప్ప స్వామి దేవాలయం విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమానికి రాజువారి తంత్రి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనకు శంషాబాద్ విమానాశ్రయంలో అయ్యప్ప స్వాములు స్వాగతం పలికారు.

బుడగ జంగాల స్మశాన వాటిక అభివృద్ధికి ప్రణాళిక

నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి

నాచారం, మార్చి 25 (నిఘా న్యూస్): నాచారం అన్నపూర్ణ కాలనీలోని బుడగ జంగాల స్మశాన వాటిక ఇప్పటివరకు కూడా ఇలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు చేయడానికి అనేక కష్టాలు పడాల్సి వస్తుంది సరైన దారి లేక పూర్తిగా పిచ్చి చెట్లతో నిండి ఎలాంటి వసతులు లేకుండా ఉన్నది.కావున ఈ స్మశాన వాటికను అభివృద్ధి పరచాలని లోనికి వెళ్లే దారి సిమెంటు రోడ్డు వేయాలని అలాగే బర్నింగ్ ప్లాట్ఫారం ఏర్పాటు చేయాలని స్నానాల గదులు మరియు బట్టలు మార్చుకునేందుకు గదులు అలాగే ఒక బోరు అలాగే లైట్లు ఏర్పాటు చేయాలని బుడగ జంగాల వెల్ఫేర్ అసోసియేషన్ వారు మంగళవారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతికి వినతిపత్రం అందజేశారు.కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తప్పకుండా తొందరలోనే స్మశాన వాటికకు నిధులు తీసుకొస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహ, కిష్టయ్య కె.నరసింహ, శంకర్ లడ్డు శివ రామ్,కృష్ణ సుధాకర్, మల్లేష్, రాము శ్రీకాంత్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలలో ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలి

ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి

వలిగొండ, మార్చి 25 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ ఉమ్మడి గ్రామాలు ఉండి నూతనంగా ఏర్పడిన పంచాయతీల్లో వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలని ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్ద కూలీలతో ఏర్పాటు చేసిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి గ్రామ పంచాయతీలు గతంలో ఉన్న గ్రామాలు నూతన పంచాయతీలుగా ఏర్పడినప్పటికీ ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించడం లేదని వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలని ఉపాధి హామీ పనులను వేగవంతం చేసి కూలీలందరికీ పనులు కల్పించాలని డిమాండ్ చేసారు. పని ప్రదేశంలో నీడకు టెంట్, మంచినీటిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి కొమ్ము స్వామి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బొడిగె యాదయ్య, కూలీలు రాపోలు సునీత గోద నాగమణి శ్యామల సాలమ్మ దాసరి చంద్రకళ కోసపురి కలమ్మ రాపోలు పోశయ్య సప్పిడి నాగమ్మ నారి పద్మ రాపోలు మల్లయ్య రాపోలు శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా కార్యాచరణ

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, మార్చి 25 (నిఘా న్యూస్): యాసంగి మార్కెటింగ్ సీజన్ లో ఖమ్మం జిల్లాలో సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు ఖమ్మం జిల్లాలో విజయవంతంగా జరిగిందని అభినందించారు. రైతు కోసం పనిచేస్తున్నామనే అంశాన్ని ప్రతి ఒక్కరు జ్ఞాపకం పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు.రైతులు పండించిన వరి పంట విస్తీర్ణం, పంట కోతల సమయం, కొనుగోలు కేంద్రాలకు ఎప్పుడు పంటలు తీసుకుని వస్తారనే అంశం వ్యవసాయ శాఖ ప్రణాళిక బద్ధంగా షెడ్యూల్ చేయాలని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు నూతన సిమ్ కార్డులను అందించి డేటా ఎంట్రీ సత్వరం జరిగేలా చూడాలని అన్నారు. రైతులకు 48 గంటల వ్యవధిలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు.
అనంతరం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా రైతులందరికీ విజ్ఞప్తి పేరున రబీ వ్యవసాయ మార్కెటింగ్ సీజన్ కు సంబంధించిన కనీస మద్దతు ధరలు తెలిపే కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా సహకార అధికారి గంగాధర్, ప్రత్యేక అధికారులు, సెంటర్ ఇన్చార్జి లు ఐ.కె.పి., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ

ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు ఖమ్మం జిల్లాలో విజయవంతంగా జరిగిందని అభినందించారు. రైతు కోసం పనిచేస్తున్నామనే అంశాన్ని ప్రతి ఒక్కరు జ్ఞాపకం పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు.రైతులు పండించిన వరి పంట విస్తీర్ణం, పంట కోతల సమయం, కొనుగోలు కేంద్రాలకు ఎప్పుడు పంటలు తీసుకుని వస్తారనే అంశం వ్యవసాయ శాఖ ప్రణాళిక బద్ధంగా షెడ్యూల్ చేయాలని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్, గన్ని సంచులు మొదలైన మౌళిక వసతులు ఉండేలా చూడాలని అన్నారు.వేయింగ్ యంత్రాలను, తేమ యంత్రాల పని తీరు చెక్ చేసి సర్టిఫై చేయాలని అన్నారు. త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని, చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని,అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకేట్లు పెట్టుకోవాలని అన్నారు. వడదెబ్బ తగిలితే వారికి ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టెంట్లను ఏర్పాటు చేయాలని అన్నారు.రైతులు పండించిన సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణ అధికారులు సర్టిఫై చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలోనే తేమ యంత్రాలు అందుబాటులో పెట్టి, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ముందుగా రైతులకు బస్తాలు ఇవ్వడానికి వీలు లేదని అన్నారు. కొనుగోలు సమయంలో మాత్రమే రైతులకు బస్తాలు ఇవ్వాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉన్న బస్తాల వివరాలను ఎప్పటికప్పుడు నోటీసు బోర్డులో అప్ డేట్ చేయాలని అన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వెంటనే వివరాలను ట్యాబ్ ఎంట్రీ చేసేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు నూతన సిమ్ కార్డులను అందించి డేటా ఎంట్రీ సత్వరం జరిగేలా చూడాలని అన్నారు. రైతులకు 48 గంటల వ్యవధిలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు. రైస్ మిల్లులో ఎట్టి పరిస్థితుల్లోనూ తాళ్ళు కట్ చేయడానికి వీలు లేదని, నాణ్యతను కొనుగోలు కేంద్రాల దగ్గరే పరిశీలించి పంపాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద, రైస్ మిల్లుల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ఒకేసారి జరుగుతున్న నేపథ్యంలో రవాణా వాహనాలకు ఇబ్బందులు రాకుండా మందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా పటిష్ట వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సరిహద్దు ప్రాంతాలలో ఇతర రాష్ట్రాల నుంచి సన్న రకం ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా రైతులందరికీ విజ్ఞప్తి పేరున రబీ వ్యవసాయ మార్కెటింగ్ సీజన్ కు సంబంధించిన కనీస మద్దతు ధరలు తెలిపే కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి.శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ.అలీం, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా సహకార అధికారి గంగాధర్, ప్రత్యేక అధికారులు, సెంటర్ ఇన్చార్జి లు ఐ.కె.పి.,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన అధ్యక్షుడు భూపాల్ గౌడ్ ను కలిసిన బీజేపీ నేతలు

బాలాపూర్, మార్చి 25 (నిఘా న్యూస్): రంగారెడ్డి జిల్లా రూరల్ నూతన అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నూతన అధ్యక్షుని నేతృత్వంలో జిల్లా పార్టీ మరింత బలపడాలని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతానికి ప్రజా సమస్యల పరిష్కారానికి భాజపా పూర్తిగా అంకితభావంతో పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రేసు నరసింహారెడ్డి, మంగపతి నాయక్, జగదీశ్వర్ రాజు మహేందర్, సామ సుధాకర్ రెడ్డి, శ్రీరామ చంద్రమూర్తి, వేణుగోపాల్, సైదులు, బంగారు రాహుల్, రాజేందర్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, జి.మల్లేష్, శ్రీధర్, అంగల శ్రీనివాస్, భరత్ ముదిరాజ్, బంగారు శరత్ చంద్ర, శివకుమార్, తిరుమలేష్, శివప్రసాద్ వివిధ మోర్చాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగారం మునిసిపల్ వేలం పాట వాయిదా

నాగారం, మార్చి 25 (నిఘా న్యూస్): నాగారం తైబజార్ వేలం పాట వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ భాస్కర్ రెడ్డి తెలిపారు. నాగారం మున్సిపాలిటీ 2025-26 ఆర్థిక ఈ సంవత్సరానికి సంబంధించి తైబజార్ బహిరంగ వేలం పాటను నిర్వహించగా ఇట్టి వేలం పాటలో మొత్తం (3) పాటాదరులు పాల్గొనగా అత్యధికంగా ఎన్.కృష్ణారావు 28,90 లక్షలకుపాడినారని తెలిపారు. మున్సిపాలిటీ నిర్ణయించిన కనీస ధర కంటే తక్కువ వచ్చినందున ఉన్నతాధికారులకు నివేదిక పంపి మరల వేలం పాటను నిర్వహిస్తామని వేలం తేది తెలియజేస్తామని కమిషనర్ తెలిపారు. ప్రస్తుతానికి తైబజార్ వేలం పాట వాయిదా వేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

బొమ్మారెడ్డిపల్లిలో కంటి వైద్య శిబిరం

ధర్మపురి, మార్చి 25 (నిఘా న్యూస్): నియోజకవర్గంలోని ధర్మారం మండలం బొమ్మరెడ్డిపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం ఆధ్వర్యంలో, సన్ రైస్ హాస్పిటల్ కరీంనగర్ వారి సౌజన్యంతో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ శెట్టి, క్యాంపు కమిటీ చైర్మన్ పుచ్చకాయల మునీందర్ రెడ్డి, తన్నీరు రాజేందర్, జిల్లా కోఆర్డినేటర్ సామ ఎల్లారెడ్డి, సభ్యులు అక్కనపల్లి చంద్రయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి వద్దకే భద్రాచలం తలంబ్రాలు

భద్రాచలం కళ్యాణ తలంబ్రాల పోస్టర్ ఆవిష్కరణ

మేడిపల్లి, మార్చి 25 (నిఘా న్యూస్): టి జి ఎస్ ఆర్ టి సి లాజిస్టిక్స్ వారి సౌజన్యంతో భద్రాచలం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ తలంబ్రాల పోస్టర్ ను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్ ఆవిష్కరించారు. భక్తులందరూ భద్రాద్రి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ తలంబ్రాలను ఉప్పల్ డిపో, చెంగిచెర్ల డిపో ఆధ్వర్యంలో కేవలం రూ.151 మాత్రమే చెల్లించి బుక్ చేసుకోవాలని తెలిపారు. ప్రత్యేక సౌకర్యం కూడా కలదు. ఇంటి వద్దకే తలంబ్రాల డెలివరీ, అలాగే ఆన్‌లైన్, ఫోన్ ద్వారా కూడా తలంబ్రాలు బుక్ చేసుకునే వీలుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బి.ప్రవీణ్ కుమార్, భాను, చెంగిచెర్ల డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ అనిల్ కుమార్ పాల్గొన్నారు. తలంబ్రాల బుకింగ్ కోసం సంప్రదించవలసిన నంబర్లు. 9110796464-9154298831. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని పిఎంసి మాజీ మేయర్ అమర్ సింగ్ తెలిపారు.

న్యాయవాది ఇజ్రాయిల్ హత్యపై సీఎం స్పందించాలి

క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షులు జెరుసలేము మత్తయ్య

హైదరాబాద్, మార్చి 25 (నిఘా న్యూస్): న్యాయవాది ఇజ్రాయెల్ కుమార్తె కు పోలీసు, జ్యుడిషియరి డిపార్మెంట్ లో ప్రభుత్వ ఉద్యోగం, అతని భార్యకు కాంగ్రెస్ పార్టీ నామినేటెడ్ పదవి ఇచ్చి ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలకు తగిన గుర్తింపు ఇవ్వాలని క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షులు జెరూషలేము మత్తయ్య డిమాండ్ చేశారు. నిందితుడు దస్తగిరి విషయంలో హైదరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, సత్వరమే స్పందించక పోలీసులు చేసిన జాప్యం, నిర్లక్ష్యానికి బలైన న్యాయవాది ఎర్రబాపు ఇజ్రాయేలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించాలని జెరూసలేం మత్తయ్య విజ్ఞప్తి చేశారు.ఇజ్రాయేలు క్రిస్టియన్ అడ్వకేట్ ఫోరమ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా క్రైస్తవ సమాజానికి న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి, చర్చిల పర్మిషన్ లు, పాస్టర్ల రక్షణకు , రాజ్యాంగపరమైన హక్కులను కల్పించే విషయాలలో ఒక క్రైస్తవ న్యాయవాదిగా ఇజ్రాయేలు విశేష సేవలందించారని గుర్తు చేశారు. అటువంటి న్యాయవాదిని స్వల్ప కారణాలతో హత్య జరగడం అనుమానాస్పదంగా ఉందని నిందితున్ని క్షుణ్ణంగా విచారించి హత్యవెనుక ఉన్న కుట్రకోణాలను లోతుగా దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా

శిక్షించాలని క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షులు జెరూషలేము మత్తయ్య డిమాండ్ చేశారు. మంగళవారం తుమ్మలూరులో జరిగిన ఇజ్రాయేలు భూస్థాపన ప్రార్థనలకు హాజరై, భౌతిక దేహాన్ని సందర్శించి జెరూసలెం మత్తయ్య నివాళి అర్పించారు. పలువురు పాస్టర్లు జెరూషలేము మత్తయ్య అధ్యక్షులు, హైకోర్టు అడ్వకెట్ సుదీర్ చాటాల్ల, క్రైస్తవ నాయకులు సుజీవన్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ ఆర్ఎస్ పనులు నెలాఖరులోగా పూర్తవ్వాలి

జిల్లా కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట, మార్చి 25 (నిఘా న్యూస్): మంగళవారం ఐడిఓసి లోని సమావేశమందిరంలో ఎంపిడిఓ మున్సిపల్ కమిషనర్ లతో ఎల్.ఆర్.ఎస్ డాక్యుమెంట్ అప్లోడ్, ఆన్ లైన్ డాటా ఎంట్రీ, ఎఫ్.టి.ఎల్. ప్రొహిబిటెడ్ ల్యాండ్ తదితరఅంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రొహిబిటెడ్ ల్యాండ్ వివరాలను ఎంపిడిఓ లు గ్రామాల వారీగా తహసీల్దార్ల నుండి తెప్పించుకొని స్పష్టత కలిగి ఉండాలని, ఎల్.ఆర్.ఎస్ లో ఫీజు జనరేట్ అయి, కట్టడాని సిద్దంగా ఉన్న వారి వివరాలను తెలుసుకొని సకాలంలో వారు ఫీజు చెల్లించేలా చర్యలుచేపట్టాలని సూచించారు. అనంతరం ఇందిరమ్మఇళ్ల నిర్మాణాలను గురించి మాట్లాడుతూ మీ వద్ద ఉన్న దరఖాస్తులు ఒక సారి పునః పరిశీలించు

కోవాలని, ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించి సకాలంలో నిర్మాణాన్నిపూర్తి చేయడానికి గుత్తేదారు ముందుకు వచ్చిన, గుత్తేదారు మధ్యలో ఆపేసిన పనులు ఆఇంటి యజమాని పూర్తి చేసుకోవడానికి ఆసక్తి చూపిన పూర్తి చేసుకునేలా చూడాలని, అత్యంత పేదరికంలో ఉన్న వారికి జిల్లా లేదా మండలసమాఖ్యలు లేదా స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు ఇప్పించి నిర్మాణాలను పూర్తి చేయించాలని, అనంతరం వాటిని రీయింబర్స్ మెంట్ చేసుకోవాలని సూచించారు. బేస్ మెంట్ వరకు పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లుల వివరాలు వెంటనే అప్లోడ్ చేయాలని, వాటికి చెల్లింపులు చేయడానికి ప్రభుత్వంసిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ దేవకిదేవి, డిటిసిపిఓ వందనం, హౌజింగ్ పిడి దామోదర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

యాదవ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్

తిరుపతి, మార్చి 25 (నిఘా న్యూస్): యాదవ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గా గొల్ల నరసింహ యాదవ్ ను ఎంపిక చేసినట్లు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలకు అధిష్టానం గుర్తించి యాదవ్ సంఘానికి రాష్ట్ర చైర్మన్ గా ఎంపిక చేసినందుకు నా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఏప్రిల్ 2వ తేదీ జరగనున్న ప్రమాణ స్వీకారోత్సవానికి రజక సంఘం ,గాండ్ల సంఘం ,యాదవ సంఘం ,నాయి బ్రాహ్మణ సంఘం, మత్స్యకారుల సంఘం ,వడ్డెర సంఘం, వన్నెకుల క్షత్రియ సంఘం, పట్టు శాలి సంఘం శాలివాహన సంఘం ,ఏప్రిల్ రెండున విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రమాణ స్వీకారోత్సవానికి తిరుపతి నుండి పెద్ద ఎత్తున బీసీ కులాలు ప్రమాణ స్వీకారానికి వెళ్లాలని మంగళవారం నిర్వహించిన సమావేశంలో నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కరాటే చంద్ర గాండ్ల సాధికార కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు జగన్నాథం శాలివాహన సాధికార కమిటీ పార్లమెంటు అధ్యక్షులు ఆముదాల తులసీదాస్ సాధికార కమిటీ రాష్ట్ర కమిటీ మెంబర్ గాండ్ల జగన్నాథం యాదవ సాధికార రాష్ట్ర కమిటీ సత్తు మధుసూదన్ యాదవ్ రజక సాధికార కమిటీ పార్లమెంట్ అధ్యక్షులు అశోక్ బెస్త సాధికార కమిటీ కార్యవర్గ సభ్యులు రాష్ట్ర భక్తాచలం వడ్డెర సాధికార పార్లమెంటు కమిటీ వడ్డెర అధ్యక్షులు శ్రీరాములు మన్నె కుల క్షత్రియ కొండ రామారావు పాలేకర్ సంగం వెంకట కృష్ణయ్య రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుస్వామి యాదవ్ రజక సాధికార కమిటీ శంకర్ బీసీ సంఘర్షణ సమితి అధ్యక్షులు అక్కినపల్లి లక్ష్మయ్య పట్టుశాలి జ్యోతి కుమారు నాగరాజు నాయి బ్రాహ్మణ సంఘం బాలరాజు తెలుగు యువత అధ్యక్షులు గరిటి చెంచే యాదవ్ వెంకటగిరి నియోజకవర్గ నుండి పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

లయన్ డా.మహేంద్ర కుమార్ రెడ్డికి వైద్య సేవ రత్న పురస్కారం

హైదరాబాద్, మార్చి 25 (నిఘా న్యూస్): ప్రముఖ వైద్యులు లయన్ డిస్ట్రిక్ట్ 320ఏ గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి వైద్య సేవా రత్న జాతీయ స్థాయి పురస్కారం ముఖ్య అతిథిగా జస్టిస్ చంద్రయ్య చేతుల మీదుగా అంకున్నారు. ఈ మేరకు సుందరయ్య కళానిలయం మెయిన్ హాల్లో సర్వేజనా సుఖినోభవంతు 8వ వార్షికోత్సవం, ఉగాది అవార్డుల ప్రధాన ఉత్సవం సందర్భంగా సర్వేజనా సుఖినోభవంతు వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ డాక్టర్ ఈ.సూర్యనారాయణ మాస్టర్, ఎస్.సూర్యతేజ సుబ్రాంత్ మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డా.జి.మహేంద్ర కుమార్ రెడ్డికి వైద్య సేవ రత్న పురస్కారాన్ని హైకోర్టు రిటైర్ జడ్జ్, రాష్ట్ర మానవ హక్కుల కమిషనర్ జస్టిస్ డాక్టర్ జి.చంద్రయ్య ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ జి.మహేంద్ర కుమార్ రెడ్డిని ప్రముఖులు మందలి కృష్ణారెడ్డి, దైవజ్ఞశర్మ, లయన్ డాక్టర్ ఎస్సీ భారతి, లయన్ నైనా దేవి, లయన్ పి.ఉమా శంకర్ రెడ్డి, పెంటపాటి కృష్ణాది శేషు, డాక్టర్ కె.యాదయ్య గౌడ్, లయన్ పి.ఆది రెడ్డి, లయన్ డాక్టర్ ఎస్.కోటేశ్వరరావు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

వ్యవసాయ పనిముట్ల కోసం.. దరఖాస్తులు స్వీకరించిన ఏ ఓ

గన్నేరువరం, మార్చి 25 (నిఘా న్యూస్): వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా వ్యవసాయ పనిముట్లకు 50 శాతం రాయితీపై అందజేయడానికి మహిళా రైతులనుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఏఓ కిరణ్మయి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా రైతుకు పట్టా పాస్ బుక్ ఉండాలని, మహిళా రైతు లేక భర్త పేరు మీద ట్రాక్టర్ ఆర్.సి.తప్పనిసరిగా ఉండాలని అన్నారు. వ్యవసాయ పనిముట్లు రోటవేటర్లు, కేజ్ వీల్స్, కల్టివేటర్లు, బ్యాటరీ పవర్ స్ప్రేయర్, చేతి పంపులకు మహిళా రైతులు దరఖాస్తు ఫారంతో పాటు పట్టా పాస్ బుక్, ఆదార్ కార్డు, ట్రాక్టర్ ఆర్ సి జిరాక్స్ రెండు పోటోలు అందజేయాలని పేర్కొన్నారు.

కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటోను ముద్రించాలి

జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి

ధర్మపురి, మార్చి 25 (నిఘా న్యూస్): ఢిల్లీలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్మారక గృహాన్ని జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి సందర్శించారు.భారత కరెన్సీ నోట్లపై రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని "కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి" జాతీయ అధ్యక్షులు జెరిపోతుల పరుశురాం, ఉపాధ్యక్షులు బొల్లి స్వామి కోరారు. మంగళవారం దేశ రాజధాని న్యూఢిల్లీలోని అంబేద్కర్ స్మారక గృహాన్ని వారు సందర్శించారు. అనంతరం జంతర్ మంతర్ వద్ద కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి ఆధ్వర్యంలో నేడు నిర్వహించే దూం ధాం కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా రాజ్యసభ సభ్యులు ఎన్.కృష్ణయ్య, బీదా మస్తాన్ రావు లను కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు జెరిపోతుల పరుశురాం, జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి, సహాయక కార్యదర్శి పలిగిరి కనకరాజు, మహనీయుల ఆశాయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకురి కైలాసం, వరంగల్ జిల్లా నాయకులు తాడెం అనిల్, నల్గొండ జిల్లా నాయకులు పాలడుగు అంజి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్

మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ఆకస్మిక తనిఖీ

శామీర్ పేట, మార్చి 25 (నిఘా న్యూస్): కృషి, పట్టుదల క్రమశిక్షణే మీ విజయానికి కారణమని, పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి, భవిష్యత్తు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఇదే స్ఫూర్తితో చదువుకోవాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం విద్యార్థులకు బోధించారు. మంగళవారం కూకట్ పల్లి మండలంలోని బృందావన్ కాలనీలో కుత్బుల్లాపూర్ కు నిర్వహిస్తున్న తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ (బాలుర) స్కూల్, జూనియర్ కాలేజీని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ కృషి, పట్టుదల క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏమి చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా ముందుకు వెళ్లాలని కలెక్టర్ గౌతం విద్యార్థులకు సూచించారు.

ఉగాది ఉత్సవానికి విస్తృత ఏర్పాట్లు

మల్కాజిగిరి, మార్చి 25 (నిఘా న్యూస్): నిఘా న్యూస్,రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ మల్కాజిగిరి నగర శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేది ఆదివారం మల్కాజిగిరి తిరుమల గార్డెన్స్ నందు జరప తలపెట్టిన ఉగాది ఉత్సవానికి కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ మైనంపల్లి హన్మంతరావుని నిర్వాహకులు ఆహ్వానిం చారు. మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహనరాజు నేతృత్వంలో మైనంపల్లి హన్మంతరావును ఆర్ఎస్ఎస్ శివాజీ ప్రభాత్ శాఖ కార్యవహ సుభాష్ జీ, శాఖ ముఖ్య శిక్షక్ ప్రభాకర్ చారి, శాఖ ఘట నాయక్ సోనూ జైన్ తదితరులు కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి కాంగ్రెస్ నాయకులు, లక్ష్మీకాంత్ రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ వర్ధన్నపేట ఇన్చార్జిగా నవీన్

వరంగల్ జిల్లా అధ్యక్షులు బస్కే నాగరాజు



వరంగల్, మార్చి 25 (నిఘా న్యూస్): వరంగల్ జిల్లా అధ్యక్షులు బస్కెనాగరాజు ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గం ఇన్చార్జిగా మరుపట్ల నవీన్ ని నియమించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు పోలెపాక శ్రీధర్ దయాకర్ పాల్గొన్నారు.

వరంగల్ నడిబొడ్డున బాంబు కలకలం



వరంగల్, మార్చి 25 (నిఘా న్యూస్): వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనుల్లో బాంబుల వినియోగం బస్టాండ్ నిర్మాణ పనుల్లో ఇష్టారీతిన బాంబుల వినియోగం మిట్ట మధ్యాహ్నం బాంబులు వినియోగించి పేలుళ్లకు పాల్పడటం తో భయభ్రాంతులకు లోనైన ప్రజలు మోడల్ బస్ స్టాండ్ పునాది పనుల్లో బాంబు పేల్చడంతో ఎగిరిపడిన రాళు. తాత్కాలిక బస్ స్టాండ్ లో నిలిచియున్న భూపాలపల్లి డిపో బస్సు అద్దాలు ధ్వంసం,త్రుటిలో ప్రయాణికులకు తప్పిన ముప్పు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న పోలీసులు అధికారులు.

జపాన్ భౌద్ధ మత ప్రతినిధులతో కలిసిన ఎమ్మెల్యే

అమరావతి, మార్చి 25 (నిఘా న్యూస్): జపాన్ భౌద్ధ మత ప్రతినిధులతో కలిసి అమరావతిలో పర్యటించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అమరావతిలోని బుద్ధుని విగ్రహం, మ్యూజియాన్ని సందర్శించిన జపాన్ కు చెందిన బౌద్ధ మత ప్రతినిధులు అమరావతిలోని బుద్ధుని విగ్రహం,మ్యూజియం అభివృద్ధి పై బౌద్ధ మత ప్రతినిధులతో చర్చించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శాంతికి ప్రతి రూపమైన బౌద్ధ ధర్మం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అవసరమైన సహకారాన్ని అందిస్తుందన్న ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ఆర్డీఓ రమణ కాంతా రెడ్డి ఎమ్మార్వో దానియేలు,ఎండిఓ పార్వతి పాల్గొన్నారు.

కాంగ్రెస్ బిఆర్ఎస్ కూ దూరమైన ఎమ్మెల్యే

- తిరిగి టీడీపీ తీర్థం పుచ్చుకోవడానికి ప్రయత్నాలంటూ ప్రచారం
- రాజేంద్రనగర్ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, మార్చి 25 (నిఘా న్యూస్): రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి అంటూ అధికారంలో ఉన్న పార్టీలో చేరి సొంత లాభం చూసుకున్నాడే తప్ప రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రజలు నమ్మి ఓటు వేస్తే స్వలాభం కోసం అధికారంలో,ఏ పార్టీ ఉంటే,ఆ పార్టీకి కొమ్ము కాస్తున్నావంటూ ఎమ్మెల్యేపై ఆయన ధ్వజమెత్తారు.అభివృద్ధి పేరుతో బీఆర్ఎస్ లో చేరితే నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ భూములను అమ్ముకునేలా చేసిన ఘనత స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కే దక్కుతుందని తీవ్ర విమర్శలు చేశారు. మంగళవారం కాటేదాన్ లోని బిజెపి పార్టీ కార్యాలయంలో తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తీరును ఖండించారు. ఎమ్మెల్యే,ఏ పార్టీలో ఉన్నారో తెల్చుకోలేని పరిస్థితి నెలకొందని,ఫలానా పార్టీలో చెప్పుకోలేకపోతున్నారన్నారు. ఎమ్మెల్యే,ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ లో ఉన్నారా,కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా తెలియని దుస్థితి నెలకొందన్నారు.ప్రజలు సైతం ఎమ్మెల్యే తీరుతో అయోమయానికి గురవుతున్నారన్నారు.ఆయన వెనుకున్న అనుచరులు సైతం ఏ పార్టీలో కొనసాగుతున్నారో తెలియని అయోమయస్థితిలో ఉన్నట్లు వివరించారు. ఇటీవల ఆరాంఘర్ నుంచి ఏర్పాటు చేసిన ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవం విషయంలో తనకు ఎలాంటి సమాచారం లేదని ఎమ్మెల్యే అలిగిన విషయాన్ని గుర్తు చేశారు.చీకట్లో పోయి ముసుగులో కాంగ్రెస్ పార్టీ ఖండువా కప్పుకున్నాడని, సుప్రీం కోర్టులో చుక్కెదురు అవుతుందేమోనని ఐదు రోజుల పాటు మీడియా కంట పడకుండ మలేషియా పారిపోయారని పేర్కొన్నారు.అంతేకాకుండ ఎమ్మెల్యే కార్యకర్తలకు కాంగ్రెస్ ఖండువాలు కప్పడంతో పాటు క్యాంపు ఆఫీసుల వద్ద,ఇంటి వద్ద కాంగ్రెస్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకున్నట్లు వివరించారు. మైలార్దేవపల్లి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా సమావేశం టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో జరిగినా స్థానిక ఎమ్మెల్యే పోలేదన్నారు.కాంగ్రెస్ పార్టీలో ఉన్నావా లేవా ఉప ఎన్నిక వస్తదని భయపడుతున్నావా అంటూ ఎమ్మెల్యే ను సూటిగా తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు.నియోజకవర్గంలో అనేక మార్లు గెలిచిన శాసనసభ్యునిగా గుర్తింపు ఉంది కదా ఎందుకు ఉప ఎన్నికలను ఎదుర్కోవడానికి భయపడుతున్నావుఅన్నారు.ప్రజలకు మంచి చేసిన వాడివైతే ఎందుకు భయం పడుతున్నావని,కాంగ్రెస్ లో చేరితే, చేరానని చెప్పుకోవాలన్నారు.ఎమ్మెల్యే తీరు చూస్తుంటే న్యాయస్థానాల కళ్లు,మీడియా కళ్లు,ప్రజల కళ్లు మూసే ప్రయత్నిస్తున్నారని వ్యాఖ్యానించారు.

యాసంగి ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళిక

కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, మార్చ్ 25 (నిఘా న్యూస్): యాసంగి ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కొనుగోలు కమిటీ సభ్యులను కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా కొనుగోళ్ల కమిటీ సభ్యులు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ధాన్యం పూర్తిగా పరిపక్వతకు వచ్చిన తర్వాతనే హార్వెస్ట్ చేసేలా రైతులకు, హార్వెస్టింగ్ మిషన్ ఆపరేటర్లకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కోతలకు సంబంధించి రెవెన్యూ గ్రామాల వారీగా నిర్దిష్ట ప్రణాళిక ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తూకపు యంత్రాలు, తేమను కొలిచే యంత్రాలు, గన్ని సంచులు, తార్పాలీన్ కవర్లు వంటివి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇప్పుడు ఉన్న ప్యాడి క్లీనర్ లతో పాటు మరో 15 ప్యాడి క్లీనర్ లను కొనుగోలు చేయాలని సూచించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు తర్వాత వెన్ వెంటనే వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. రైతుకు సకాలంలో సొమ్ము అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకాల ధాన్యాలు వేరువేరు ప్రదేశాల్లో ఉండేలా చూడాలని సూచించారు. ఎండాకాలం దృశ్య రైతులకు నీడ, తాగునీటి సౌకర్యం ఉండేలా చూడాలని తెలిపారు. సిబ్బంది కొనుగోలు రిజిస్టర్ ను అందుబాటులో ఉంచుకోవాలని, పకడ్బందీగా వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. తేమ యంత్రాన్ని నీడలోనే ఉండేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

డాక్టర్ల నిర్లక్ష్యానికి చర్యలు తప్పవు

- సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్
- విధుల్లో నిర్లక్ష్యం వహించిన డాక్టర్లకు షోకాజ్ నోటీసులు
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి, మార్చ్ 25 (నిఘా న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రజలకు మెరుగైయిన సేవసలు అంది%శీ%చేలనే దృప్పథతో పనిచేస్తూ%శీ%ది. అందుకు తగిన అన్నీ రకాల చర్యలు చేపట్టినా, ఆచరణలో మాత్రం ఆమడ దూరంలో ఉంటున్నాయి. ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్లు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూన్నారనేది సత్యం.మంగళవారం జిల్లా క్షలెక్టర్ వల్లూరు క్రాంతి జిల్లా కేంద్ర ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్లు హాజరు పట్టికలో గైరాజర్ తో తీవ్ర ఆగ్రహం వ్యక్త%శీ% చేశారు.గైరాజర్ ఐన 10 డ్యూటీ డాక్టర్లకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు సూపరిడెంట్ కు జరిచేశారు. సమయపాలన పాటించని సిబ్బందిని కమిషనర్ కార్యాలయానికి సరెండర్ చేయాలని తెలిపారు. ఆసుపత్రి పరిస్థిని సమీక్షించిన కలెక్టర్, రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు మార్పులు తప్పవని సూచించారు. సి ఎస్ ఆర్ నిధులతో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. వార్డుల్లో రోగులతో మాట్లాడి ఆసుపత్రి సేవల గురించి సమాచారం సేకరించారు. డ్యూటీలో ఎవరు నిర్లక్ష్యం చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

విద్యుత్ కోతలతో ఆగ్రహించిన రైతన్నలు

విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా

పెబ్బేరు, మార్చి 25 (నిఘా న్యూస్): పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం గ్రామంలో ఉన్న 33/11 కెవి సబ్ స్టేషన్ లో ఉన్న పవర్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులకు గురి కావడంతో మూడు రోజుల నుండి వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేయడంలో అంతరాయం కలిగింది.దీంతో తమ పంటలు ఎండి పోతున్నాయని గుమ్మడం తిప్పాయపల్లి గ్రామానికి చెందిన రైతులు గుమ్మడం సబ్ స్టేషన్ దగ్గర ధర్నా నిర్వహించారు. యుద్ధ ప్రాతిపదికన ట్రాన్స్ఫార్మర్ రిపేరు చేసి నిరంతర విద్యుత్ సరఫరా ఇవ్వాలని, ఇప్పటికే తమ పంటలు ఎండిపోయాయని, వారు నినాదాలతో ధర్నా నిర్వహించారు. విద్యుత్ సరఫరా విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళగా విద్యుత్ ఉన్నతాధికారులతో మాట్లాడి రెండు రోజులలో సమస్యలను పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. దీంతో రైతుల ధర్నా విరమించి వ్యవసాయానికి నిరంతర సరఫరా ఇవ్వాలని ఎండిపోయిన వరి కర్రలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొండారెడ్డి, తొండ బలరాముడు, జగదీశ్వర్ రెడ్డి,ఎల్ రవి కుమార్ రెడ్డి,నేతుల రాజు, దామోదర్ రెడ్డి, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె దవఖానా సేవలపై ప్రచారం నిర్వహించాలి

జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్

శామీర్ పేట, మార్చి 25 (నిఘా న్యూస్): పల్లె దవాఖానాలలో ఒపి పెషంట్ల సంఖ్యను పెంచేలా పల్లె దవఖానాలో అందించే వైద్య సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ ను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశించారు. మంగళవారం కూకట్ పల్లి మండలంలోని హౌజింగ్ బోర్డు 4వ ఫేజ్ లో గల పల్లె దవాఖానాను కలెక్టర్ తనిఖీ చేసి ప్రజలకు వైద్య సేవలందించేందుకు మెడికల్ ఆఫీసర్లు తప్పనిసరిగా ఉండాలని, పల్లెదవఖానాలో వెంటనే మెడికల్ ఆఫీసర్లను నియమించాలని జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ను కలెక్టరు ఆదేశించారు. పల్లె దవాఖానాను పరిశీలించి రోజుకు ఎంత మంది ఓపి పెషంట్లు వస్తారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఒపి పేషంట్ల సంఖ్యను పెంచేలా పల్లె దవాఖానా అందించే వైద్య సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టరు ఆదేశించారు. పల్లె దవాఖానాలో ఎంత మంది సిబ్బంది ఉన్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పల్లె దవఖానాలలో అందించే వైద్య సేవల రికార్డుల గురించి అడిగి రిజిష్టర్లను పరిశీలించారు. ప్రసవాల సంఖ్య, వ్యాక్సినేషన్, ఇమ్యూనైజేషన్ గురించి అడిగి వాటి నమోదు రిజిష్టర్లను తనిఖీ చేసారు. రోజుకు ఎంత మంది రక్తపరీక్షలకు నమూనాలు తీసుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. మందుల గదిని పరిశీలించి మందుల నమోదు రిజిష్టర్లను, పేషంట్లకు మందులు అందించిన రిజిష్టర్లను తనిఖీ చేసి గత నాలుగు నెలలుగా పేషంట్లకు మందులు ఇచ్చిన రికార్డుల నమోదు సరిగా లేదని కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేసారు. అనంతరం కలెక్టర్ కూకట్ పల్లి లోని బాలాజీ నగర్ బస్తీ దవాఖానా ను తనిఖీ చేసి, అక్కడ ఉన్న వైద్య సిబ్బంది ఎంత మంది ఉన్నారు అని అడిగి తెలుసుకున్నారు. పేషంట్లకు అందించే సేవలను మెరుగు పరిచి మరింత విస్తృతం చేయాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రిని తనిఖీ చేస్తూ ల్యాబ్ రిజిస్టర్లను, రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ప్రత్యేక విభాగానికి సంబంధించిన వ్యాధితో వచ్చే పేషెంట్లకు ఏవిధంగా ట్రీట్మెంట్ ఇస్తున్నారని మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. ఏవిధంగా టెలిమెడిసిన్ అందిస్తున్నారని కంప్యూటర్లో పరిశీలించారు. ప్రతిరోజు ఒపి పేషంట్ల నమోదును, వారికి అందించే వైద్య సేవల వివరాలను ట్యాబ్ లో పరిశీలించి, ప్రతిరోజు తనకు నివేదికలు పంపాలని కలెక్టరు డిఎంఅండ్ హెచ్ఓకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ ఉమాగౌరీ, కూకట్ పల్లి తహాసీల్దారు స్వామి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

న్యూఢిల్లీలోని ఇందిరా భవన్ ఏఐసీసీ కార్యాలయంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించిన టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, ఖైరతాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ గౌడ్ తదితరులు.

-న్యూఢిల్లీ, మార్చ్ 25 (నిఘా న్యూస్):

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి లైసెన్సులు రద్దు

మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, మార్చ్ 25 (నిఘా న్యూస్): తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఇకనుండి కఠిన చర్యలు తీసుకోకున్నట్టు పేర్కొన్నారు. పదే పదే ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడే వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయనున్నట్టు మంత్రి ప్రకటించారు. ఆ తర్వాత వాటిని ఏన్నటికీ పునరుద్ధరించమని, వారు తరువాత ఏవైనా వాహనాలు తీసుకుంటే వాటికి రిజిస్ట్రేషన్లు చేయమని హెచ్చరించారు. త్వరలోనే ప్రభుత్వం ఈ నిబంధనను అమలులోకి తీసుకు వస్తుందని, ఇందుకు సంబంధించి జీవో విడుదల చేస్తామని ఆయన వెల్లడించారు. మంత్రి పేర్కొన్న ఈ నిర్ణయంతో నిబంధనల పట్ల నిర్లక్ష్యంగా వహించే వారికి భారీ షాక్ తగలనుంది. ఎనిసార్లు జరిమానాలు విధించినా కొందరు తీరు మార్చుకోవడం లేదని, అలాంటి వారిపట్ల ఇలాంటి కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పడం లేదని అధికారులు చెబుతున్నారు.

మూసీలో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభం

మేడిపల్లి, మార్చి 25 (నిఘా న్యూస్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని 8వ డివిజన్ ప్రజలకు మూసి నీటి నుంచి రక్షణ కల్పించే రీటైనింగ్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ప్రజా సంక్షేమం కోసం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ఈ రిటైనింగ్ వాల్ ఒక ముఖ్యమైన ప్రాజెక్టుగా మారుతుందని మాజీ మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ ఈ నిర్మాణం పూర్తయిన తరువాత మూసీ నది వల్ల కలిగే సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అలాగే స్థానిక ప్రజలకు రక్షణ కల్పించబడుతుందని హామీ ఇచ్చారు. పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్దిష్ట గడువులో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ అమర్ సింగ్, సీనియర్ కాంగ్రెస్ నేతలు అంజిరెడ్డి, భండారి రవి, ఐలేష్ యాదవ్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి

బెల్లంకొండ, మార్చి 25 (నిఘా న్యూస్): మండలంలోని కందిపాడు, చంద్రాజుపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా రబీలో వేసినటు వంటి వరి పంటను వ్యవసాయ అధికారి డి.కృష్ణయ్య పరిశీలించారు వరిలో మొవ్వపురుగు ఆశించి అక్కడక్కడ వెన్ను ఎండిపోవటం గమనించడమైనది నివారణకు గాను కారటాప్ హైడ్రోక్లోరైడ్ ఎకరాకు 400 గ్రాములు చొప్పున పై పాటుగా పిచికారి చేసుకోవాలని సూచించారు. సాయంత్రం వేళలో పిచికారి చేయుట వలన పురుగు నివారణతో పాటు తాలు గింజలు శాతాన్ని తగ్గించుకోవచ్చని సూచించడమైనది. కంది పంట నాణ్యత ప్రమాణాలు పాటించి కనీస మద్దతు ధరకు స్థానిక రైతు సేవా కేంద్రాలలో నమోదు చేసుకొని క్వింటాల్ కు రూ. 7550 పొందవచ్చు అని తెలిపినారు. గ్రామంలోని ప్రతి ఒక్క రైతు విశిష్ట సంఖ్య కొరకు నమోదు చేసుకోవాలని అందుకు గాను ఆధార్,ఆధార్ కు అనుసంధానించబడిన మొబైల్,పట్టాదారు పాసుబుక్ కాఫీ తో రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కె.ప్రసాధరావు, గ్రామ ఉద్యాన సహాయకురాలు డి.రజని గ్రామ రైతులు పాల్గొన్నారు.

పెబ్బేరులు ఆస్తి పన్ను కట్టలేదని ఇల్లు సీజ్



పెబ్బేరు, మార్చి 25 (నిఘా న్యూస్): రెండేళ్లుగా ఆస్తి పన్ను చెల్లించని ఓ ఇంటిని పెబ్బేరు మున్సిపల్ అధికారులు మంగళవారం సాయంత్రం సీజ్ చేశారు. పెబ్బేరు పట్టణ శివారులోని పీజేపీ క్యాంపునకు ఎదురుగా పట్టణానికి చెందిన ఎం.రమేష్ అనే వ్యక్తికి పలుమార్లు నోటీసులు ఇచ్చినా, తన ఇంటికి సంబంధించి రెండేళ్లుగా ఆస్తి పన్ను చెల్లించడం లేదని మున్సిపల్ అధికారులు తెలిపారు. దాదాపు రూ.3.49 లక్షల బకాయి ఉన్నారని, కట్టకపోవడంతో మంగళవారం సీజ్ చేసినట్లు మేనేజర్ గణేష్ బాబు తెలిపారు.

శ్రీకాళహస్తిలో.. కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి పూజలు

శ్రీకాళహస్తి, మార్చ్ 25 (నిఘా న్యూస్): శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి కంచి పీఠాధిపతి శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ మంగళవారం ఉదయం స్వామి అమ్మవార్ల మూడో కాల అభిషేకానికి దేవస్థానానికి విచ్చేశారు కంచి పీఠాధిపతి స్వామీజీ వారిని దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తి స్వామి వారి అభిషేక సేవలో కంచి పీఠాధిపతి స్వామీజీ వారు పాల్గొన్నారు. అనంతరం శ్రీ మేధా గురుదక్షిణామూర్తి సన్నిధానం వద్ద శ్రీ కంచి పీఠాధిపతి శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య శ్రీశ్రీ శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామీజీ వారిని శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తి స్వామి వారి తీర్థ ప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు విజయకుమార్ కంటా రమేష్ చెంచయ్య నాయుడు బుజ్జి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

భార్యతో గొడవ పడి అదృశ్యమైన భర్త

కొడుకు ఆచూకీ కోసం పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లి

మల్కాజిగిరి, మార్చ్ 25 (నిఘా న్యూస్): భార్యతో గొడవ పడి ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఓ భర్త అదృశ్య మైనాడు. నేరేడ్ మెట్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నేరేడ్మెట్ లో జేజే నగర్ కు చెందిన బి.వెంకటరావు (28) సంవత్సరాలు. లేబర్ గా పని చేసుకుంటూ గత కొంతకాలంగా ఇక్కడే నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో తన భార్య సునీతతో గొడవ పెట్టుకుని ఇంట్లో నుండి వెళ్లిపోయి నాడు. అతని ఫోను కూడా స్విచ్ ఆఫ్ వస్తుందని, తన ఆచూకీ ఎవరికైనా తెలిసినచో నేరేడ్ మెట్ పిఎస్ కు తెలియజేయాలని అదృశ్యమైన వెంకటరావు తల్లి బండారి పుష్ప కోరారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేరేడ్మెట్ ఎస్ ఐ సైదులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భలే రుచిగా అరకు కాఫీ

ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

న్యూఢిల్లీ, మార్చ్ 25 (నిఘా న్యూస్): అరకు కాఫీ భలే రుచి, వాసన, చిక్కధనమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం భారత పార్లమెంట్ భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన అరకు కాఫీ స్టాల్స్‌ను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తోటి టీడీపీ ఎంపీలతో లిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అరకు ప్రాంతానికి ప్రత్యేకమైన ఈ కాఫీ అద్భుతమైన రంగు, రుచి, చిక్కదనతో పాటు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిందని, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆదివాసీ రైతుల కృషితో తయారైన ఈ కాఫీ గింజలు దేశ, ప్రపంచం వ్యాప్తంగా మరింత ప్రాచుర్యం పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆశాభావం వ్యక్తం చేశారు.

సైన్స్ విద్యార్థులకు..

ఆన్ లైన్‌లో ప్రాక్టికల్ పరీక్షలు..!

- తెలంగాణలో స్టడీ సెంటర్స్ లేకుండా ఎగ్జామ్స్ ఎక్కడ రాయిస్తారు
- సిక్కిం రాష్ట్రానికి చెందిన బోర్డ్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ అండ్ స్కిల్ ఎడ్యుకేషన్
- తెలంగాణలో సర్టిఫికెట్లు చెల్లుబాటు కావన్న ఇంటర్ బోర్డు

కోరుట్ల, మార్చ్ 25 (నిఘా న్యూస్): ఎస్ఎస్సి,ఇంటర్, బోర్డు ప్రాదేశిక రాష్ట్ర పరిధికి దాటి ఎడ్యుకేషన్ కోర్సులు నిర్వహించొద్దని యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ సృష్టమైన ఆదేశాలు ఇచ్చిన బోర్డ్ ఆఫ్ ఓపెన్ స్కూల్ అండ్ స్కిల్ ఎడ్యుకేషన్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుంది. తెలంగాణ విద్యార్థులకు ఆన్లైన్లో పరీక్షలు రాస్తూ అక్రమాలకు పాల్పడుతుందని ఆరోపణలు ఉన్నాయి. వివరాల్లోకి వెళితే సిక్కిం కు చెందిన బోస్ ఆన్లైన్ ఓపెన్ స్కూలింగ్ అందించే సర్టిఫికెట్స్ కోర్స్ ని తెలంగాణ మరియు హర్యానా ప్రభుత్వం గుర్తించ మని ఇప్పటికే ఉన్నత విద్యాశాఖ ప్రకటించింది. బోర్డు ప్రాదేశిక పరిధి అంటే ఒక స్టేట్ కు సంబంధించిన బోర్డును ఆ స్టేట్లో పరీక్షలు నిర్వహించాలి కానీ ప్రాదేశిక హద్దుల వెలుపల కోర్సులు నిర్వహించడం పై తెలంగాణ బోర్డ్ అభ్యంతరం వ్యక్తం చేస్తుంది.ఇటీవల వరుస రిక్రూట్మెంట్స్ వెలువరించిన సమయంలో కూడా ఇతర రాష్ట్రాల చెందిన పర్మిషన్ లేని సర్టిఫికేట్లను గుర్తించమని తెలంగాణ బోర్డు ప్రకటించింది.

ఇప్పటికే వేల సంఖ్యలో విద్యార్థులు బోస్ ద్వారా ఎస్ఎస్సి, ఇంటర్ చేస్తున్నారు. బోస్ పరీక్షలు నిర్వహణపై నిర్వహించే తీరుపై ఎప్పటినుంచో విమర్శలు ఉన్నాయి. అడ్మిషన్లను కేవలం ఆన్లైన్‌లో స్వీకరించడం, ఎగ్జామ్స్ కేవలం ఆన్లైన్ లో ప్రాక్టికల్స్ కూడా ఆన్లైన్లో నిర్వహించడం తెలంగాణ ఉన్నత విద్యా మండలి అక్రమాలను గుర్తించింది.బోర్డు నిబంధనలకు విరుద్ధంగా బోర్డు రాష్ట్ర పరిధి వెలుపల హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, రంగారెడ్డి జిల్లాలలో ఎగ్జామ్స్ ఆన్లైన్ లో నిర్వహించడంపై చాలా కాలంగా వివాదం ఉంది.బోర్డు పరీక్షలు నిర్వహణలో అక్రమాలపై ఫిర్యాదు రావడంతో ఉన్నత విద్యాశాఖ ప్రత్యేక బృందాలతో తనిఖీలు చేపట్టింది. హైదరాబాదులో ఒక పరీక్ష కేంద్రంలో అమ్మాయికి బదులు అబ్బాయి పరీక్ష రాస్తున్నట్టు ఎగ్జాం సెంటర్ కాలేజీ లేకుండా కేవలం ఆన్లైన్ లో చూపెట్టడం తూతూ మంత్రంగా నడిపి విద్యార్థులు దగ్గర్నుండి అందిన కాడికి దోచుకుంటున్నారు.

ఆన్లైన్ విద్య ద్వారా ఎక్కువగా ఫీజులు వసూలు చేస్తూ భారీగా ఆదాయం ఎక్కువ వస్తుండడంతో బోస్ వీటిని కొనసాగిస్తుందని అసలు తెలంగాణలో కానీ ఆంధ్రప్రదేశ్లో కానీ ఒక్క స్టడీ సెంటర్ లేకుండానే విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని తెలంగాణలో కానీ ఆంధ్రప్రదేశ్ లో కానీ ఒక్క స్టడీ సెంటర్ లేకుండానే ఏ రకంగా పరీక్షలు రాయిస్తున్నారని ఒక రాష్ట్రానికి సంబంధించిన బోర్డ్ అదే రాష్ట్రంలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలనీ ఏదైనా రాష్ట్రానికి సంబంధించిన బోర్డు కానీ, సెంట్రల్ గవర్నమెంట్ బోర్డ్ కానీ సర్టిఫికెట్లు చెల్లబాటు అవుతాయని కానీ రాష్ట్ర పరిధిలోనే విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలి రాష్ట్ర పరిధిలోనే స్టడీ సెంటర్ ఏర్పాటు చేసి సర్టిఫికెట్లు ఇస్తే చెల్లుతాయని ఇతర రాష్ట్రానికి చెందినటువంటి బోర్డు మరొక రాష్ట్రంలో పరీక్షలు

రాయించే సర్టిఫికెట్లు జారీ చేస్తే చెల్లవని మాజీ తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి పేర్కొన్నారు.

వైద్య విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

- ఆడబిడ్డకు అన్యాయం జరిగితే సహించేది లేదు
- ఆత్మహత్య కారకుల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం
- ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

రాజమండ్రి, మార్చి 25 (నిఘా న్యూస్): వికాస్ కాలేజీ నందు వైద్య విద్యా కోర్సు చదువుతున్న విద్యార్థిని ఆర్థిక పరిస్థితి దృష్ట్యా రాజమండ్రిలోని ఒక ప్రముఖ ప్రైవేట్ హాస్పిటల్‌లో పార్ట్ టైం జాబ్ చేసుకుంటూ చదువుకుంటుంది. రెండు రోజుల క్రితం ఈ విద్యార్థిని ఆత్మహత్యా ప్రయత్నం చేసింది. విషయం తెలుసుకున్న ఆమె కుటుంబసభ్యులతో పాటు, తోటి విద్యార్థిని విద్యార్థులు ఆ ప్రైవేట్ ఆసుపత్రి ఎదుట మంగళవారం ఆందోళనకు దిగారు. దీనికి కారణమైన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ ధర్నాకు దిగారు.విషయం తెలుసుకున్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ హుటా హుటిన ఆసుపత్రికి చేరుకున్నారు. ఆసుపత్రిలోని వైద్యులతో మాట్లాడి ప్రస్తుత ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఐసీయూలో ఉన్న ఆమె పరిస్థితి సీరియస్ గా ఉందని వైద్యులు తెలియజేసారు.ఈ సందర్భంగా ఆమెకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే వైద్య నిపుణులను విజ్ఞప్తి చేసారు. అనంతరం ఆందోళన చేస్తున్న విద్యార్థులు, కుటుంబసభ్యులకు సంఘీభావం ప్రకటించారు. ఒక వైద్య విద్యార్థిని విషయంలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. ఈమె ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించడానికి కారణమైన వాళ్ళని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆ మేరకు ఒక ఎమ్మెల్యేగా తన వంతు కృషి చేస్తానని ఆడబిడ్డకు అన్యాయం జరిగితే సహించే ప్రసక్తే లేదని వారికి మాట ఇచ్చారు. పోలీస్ డిపార్ట్మెంట్ వారిని 24 గంటలు లోపు నిందితులను పట్టుకోవాలని ఆదేశించామన్నారు.

అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలు చేయండి

నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్

అంబర్‌పేట, మార్చ్ 25(నిఘా న్యూస్): అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను వెంటనే అమలు చేయాలని నాంపల్లి క్రిమినల్ కోర్ట్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణ కోసం చట్టం తీసుకురావడంతోపాటు రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నాంపల్లి నుంచి అసెంబ్లీ వరకు పాదయాత్ర చేస్తున్న న్యాయవాదులను పోలీసులు అరెస్టు చేసి అంబర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అడ్వకేట్ సునీత యాదవ్ మాట్లాడుతూ న్యాయవాదులకు రక్షణ లేకుండా పోయిందని, విచక్షణారహితంగా న్యాయవాదులను హత్యలు చేస్తున్నారని చెప్పారు. బయటకు రావాలంటేనే భయమేస్తుందని తెలిపారు. వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న అంబర్ పేట బిఆర్ఎస్ నాయకులు ఎర్రబోలు నరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, కె.లింగారావు, సిద్ధార్థ్ ముదిరాజ్ తదితరులు అంబర్ పేట పోలీస్ స్టేషన్‌కు వచ్చి న్యాయవాదులకు సంఘీభావం ప్రకటించారు. అరెస్టు అయిన వారిలో న్యాయవాదులు పద్మావతి, చంద్రమోహన్, శ్రీనివాస్, రమణ గౌడ్, మల్లేష్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

మూడుచింతల పల్లికి కొండపోచమ్మ నీరు

హర్షం వ్యక్తం చేసిన మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి

శామీర్‌పేట, మార్చి 26 (నిఘా న్యూస్): వేసవిని దృష్టిలో పెట్టుకొని మూడుచింతలపల్లి మండలానికి చెందిన రైతులు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా మంగళవారం మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ చొరవతో కొండపోచమ్మ సాగర్ డ్యాం అధికారులు మూడుచింతలపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు కాలువ ద్వారా నీటిని విడుదల చేయడం జరిగింది. దీంతో మండలంలోని వివిధ గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేశారు. నీరు విడుదలకు కృషిచేసిన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అలాగే మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ కు ధన్యవాదాలు తెలిపి నారాయణపూర్ గ్రామం ద్వారా వెళ్లే కాలువ వద్ద పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాసరెడ్డి, మూడుచింతలపల్లి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ బండి%ఎ% జగన్నాథం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దోసకాయల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాలనరసింహ, బస్వరెడ్డి, దామోదర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పంట ఎండి పోతుందని యువ రైతు ఆత్మ హత్యా యత్నం

పెబ్బేరు, మార్చి 25 (నిఘా న్యూస్): బోరు ఎండిపోయి నీళ్లు అందకపోవడంతో బత్తాయి తోట ఎండిపోయింది. దీంతో మనస్తాపం చెందిన ఓ యువ రైతు ఆత్మ హత్యాయత్నానికి పాల్పడిన ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో జరిగింది.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం అయ్యవారి పల్లి గ్రామానికి చెందిన యువరైతు కురుకుంట్ల శ్రీకాంత్ కు గ్రామంలో15 ఎకరాల భూమి ఉంది. అందులో బోరు వేసుకొని ఆరు ఎకరాలలో బత్తాయి తోట సాగు చేస్తున్నాడు. గత కొన్ని రోజుల క్రితం తన పొలం పక్కనే ఉన్న స్థానిక ఓ రైతు తన పొలంలో బోరు వేశాడు. ఆయన బోరు వేయటంతో శ్రీకాంత్ వేసిన బోరు ఇంకిపోయి బత్తాయి తోటకు నీరు అందక తీవ్ర ఆందోళన చెందాడు. దీతో మనస్తాపం చెంది మంగళవారం తెల్లవారుజామున సెల్ఫీ వీడియో తీసుకుని పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆ వీడియోను స్థానిక వాట్సాప్ గ్రూప్ లో పోస్టు చేయడంతో అది వైరల్ గా మారింది. గుర్తించిన గ్రామస్థులు హుటాహుటిన కర్నూలు ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

న్యాయవాదులకు రక్షణ కరువైంది

న్యాయవాది ఇజ్రాయిల్ భౌతిక ఖాయానికి నివాళులర్పించిన మందకృష్ణ

మహేశ్వరం, మార్చి 25(నిఘా న్యూస్): న్యాయ వ్యవస్థలో పనిచేస్తున్న న్యాయవాదులకు తెలంగాణలో రక్షణ కరువైందని, న్యాయ వ్యవస్థలో వచ్చే తీర్పును సకాలంలో రాకపోవడం వల్ల నిందితులు మరింత ధైర్యం చేయడానికి దారి తీస్తుందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు.దుండగుడు దస్తగిరి చేతిలో దారుణంగా హత్య గురైన ఎర్రబాబు అలియాస్ ఇజ్రాయిల్ అంత్యక్రియలు ఆయన స్వగ్రామమైన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామంలో నిర్వహించారు. అంత్యక్రియలకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరయ్యారు. ఇజ్రాయిల్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. మందకృష్ణ మాట్లాడుతూ పైకి కనిపించని చిన్నపాటి సంఘటనకు నిందితుడుగా చెప్పబడుతున్న దస్తగిరి కేవలం ఒక ఎలక్ట్రిషన్ గా మాత్రమే కనిపిస్తాడు అన్నారు. చంపిన తీరు ప్లాన్ చేసుకున్న తీరు చూస్తే అతని వెనక పరోక్షంగా ఎవరో ఉండి నడిపిస్తున్నారని అనుమానంగా ఉందన్నారు. మాదిగ న్యాయవాద ఫెడరేషన్ లో జాతికి సేవలు అందించిన ఎర్రబాబు అలియాస్ ఇజ్రాయిల్ దారుణ హత్యను మాది రిజర్వేషన్ పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. న్యాయ వ్యవస్థ పనిచేస్తున్న న్యాయవాదులకే ఈ తెలుగు నేలపై రక్షణ కరువైందన్నారు. న్యాయ వ్యవస్థలో కూడా దారుణంగా హత్య చేసిన తమ శిక్షణ పడదని విధానం పెరుగుతుందన్నారు. న్యాయ వ్యవస్థలో వచ్చే తీర్పును సకాలంలో రాకపోవడం వల్ల నిందితులు మరింత ధైర్యం చేయడానికి దారి తీస్తుంది అన్నారు. తెలుగు నేలను ముఖ్యంగా తెలంగాణలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంథని వద్ద జరిగిన లాయర్లు వామనరావు దంపతుల హత్య తెలుగు నేలను మొత్తం కదిలించింది అన్నారు. నిందితులకు శిక్షణ పడాలని చెబుతూ తెలుగు నేల మొత్తం రోడ్డెక్కిందన్నారు. సంవత్సరాలు గడిచిన ఇంతవరకు విచారణ జరగక పోవడంతో న్యాయవాదులను హత్యలు చేసిన తమకు శిక్షలు పడవంటూ దుండగులు మరింత రెచ్చిపోయి న్యాయవాదులను హత్య చేయడానికి వెనకాడడం లేదన్నారు. ఇప్పటికైనా హత్యలలో ప్రమేయం ఉన్నవారికి మరణశిక్ష పడితేనే ఇటువంటి హత్యలు జరగకుండా ఉంటాయన్నారు. ప్రభుత్వం కూడా సీరియస్ గా తీసుకొని న్యాయవాదులను హత్య చేసిన నిందితులకు కఠిన శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోర్త్ సిటీ జేఏసీ చైర్మన్ రఘుపతి, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

హామీలు అమలు చేయమంటే అరెస్టుల బహుమానం

ఆశ వర్కర్ల అక్రమ అరెస్టులను ఖండించండి

ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిరసన ర్యాలీ

వైరా, మార్చ్25 (నిఘా న్యూస్): హైదరాబాదులో శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లను రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించి ఆడబిడ్డలైన ఆశ వర్కర్లను అతి కిరాతకంగా హింసించి అరెస్టు చేయడాన్ని ఖండించాలని సిఐటియూ జిల్లా నాయకులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు అన్నారు. అరెస్టులను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం సిఐటియూ వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు ప్రభుత్వ ఆసుపత్రి నుండి నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండుతున్న ఎర్రటి ఎండలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా నాయకులు సంకర సుధాకర్, పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం ఆశా వర్కర్లకు ఫిక్సుడ్ వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని హైదరాబాదులో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంలో ఆశ వర్కర్లను ఎక్కడికక్కడే అరెస్టు చేసి బంధించారని తెలిపారు. హైదరాబాదులో శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న ఆశా వర్కర్లను అతి కిరాతకంగా అరెస్టు చేసే సమయంలో పలువురు ఆశా వర్కర్లకు గాయాలు అయ్యాయని అవేదన వ్యక్తం చేశారు. ఆశ వర్కర్లు అడిగేది గొంతెమ్మ కోరికలు కావని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడుగుతున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఆశా వర్కర్లకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళన ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు శైలజ, సుజాత, ప్రమీల, రేణుక, ఆదిలక్ష్మి, హైమావతి, సునీత, దీప, వెంకటరమణ, నాగేంద్ర విజయ తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com